APTEL/2023/88044

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 247 | ఎడిటర్ : ఎం. రమేష్ | శనివారం, ఆగస్టు 17, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

భారత్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేసిన బ్రిటన్ యూట్యూబర్

భారత్ దేశంపై జాత్యాహంకార వ్యాఖ్యలు చేసిన బ్రిటన్ యూట్యూబర్ మైల్స్ రూట్ లెడ్జ్ పై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. భారత్‌తో పాటు పలు దేశాల గురించి ప్రస్తావిస్తూ తీవ్ర పదజాలం వాడాడు. చిన్నపాటి ఉల్లంఘనకు పాల్పడినా ఆ దేశాలపై అణుబాంబులు వేస్తామంటూ చెత్తవాగుడు వాగాడు. ఇప్పుడు అదంతా జోక్ అని సోషల్ మీడియాతో తెలిపాడు. దీంతో నెటిజన్లు అతడిపై ఫైర్ అవుతున్నారు. "నేను బ్రిటన్ ప్రధానిని అయ్యాక.. మా దేశ ప్రయోజనాలకు ఆటంకం కలిగించే విదేశాలకు అణుబాంబులతోనే సమాధానం చెప్తానని హెచ్చరిస్తాను. తీవ్ర ఘటనలు జరిగే దాకా చూడను. చిన్నపాటి ఉల్లంఘనలకే ఆ దేశాలపై అణ్వస్త్రాలు ప్రయోగిస్తాను" అని సోషల్ మీడియా ఎక్స్ లో తీవ్ర వ్యాఖ్యలు చేశాడు. ఆ విదేశాల జాబితాలో భారత్ పేరును కూడా పేర్కొన్నాడు. భారతదేశం అంటే ఇష్టం లేదని.. జాత్యాహంకార వ్యాఖ్యలు చేశారు." మీరు నమ్మినా, నమ్మకపోయినా.. నాకు భారతదేశం అంటే ఇష్టం లేదు. అలాగే నేను ఒక వ్యక్తి భారతీయుడు ఔనా కాదా అనిని గ్రహించగలను" అని ఎక్స్ లో చెప్పుకొచ్చాడు. దాంతో అతడిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. బ్రిటన్‌కు చెందిన మైల్స్ రూట్‌లెడ్జ్.. సంక్షోభం నెలకొన్న ప్రాంతాల్లోనే పర్యటిస్తాడు. విపత్తు సమయంలో ఆయా దేశాల ప్రజలు ఎలాంటి జీవన స్థితిగతుల్లో ఉన్నారో చూసి తన అనుభవాలను సోషల్ మీడియాలో చెబుతాడు. 2021, ఆగస్టు 15న అఫ్గానిస్థాన్‌లో తాలిబన్లు అధికారం చేజిక్కించుకున్నప్పుడు మైల్స్ అఫ్గాన్ వెళ్లాడు.బ్రిటన్ ప్రభుత్వం హెచ్చరికలు ఖాతరు చేయకుండా అఫ్గాన్ వెళ్లాడు. తర్వాత అక్కడ చిక్కుకుపోయిన అతడిని ఆగస్టు 17న బ్రిటన్ ఆర్మీ తరలించింది. బురా? ధరించి ఆ దేశం నుంచి బయటపడ్డాడు. అలాగే అఫ్గాన్ లో ఎదురైన అనుభవాలపై పుస్తకాన్ని కూడా రాశాడు. మైల్స్.. ఒక్క అఫ్గాన్ కే కాదు.. కజకిస్థాన్, ఉగాండా, కెన్యా, దక్షిణ సూడాన్, ఉక్రెయిన్, బ్రెజిల్ సహా ఇలా సవాళ్లను ఎదుర్కొంటున్న ప్రమాదకరమైన ప్రదేశాలకు కూడా వెళ్లాడు.

తల్లితో అనుబంధాన్ని గుర్తుచేసుకున్న కమలాహ్యారిస్

కమలా హ్యారిస్ డెమొక్రటిక్ అభ్యర్థిగా నామినేషన్ స్వీకరించిన తర్వాత తల్లిని గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. "మనమేంటో చెప్పొద్దు.. చేసి చూపించాలి' అని తల్లి డా. శ్యామలా గోపాలన్ హ్యారిస్ చెప్పిన మాటలే తనకు స్ఫూర్తి అని పేర్కొన్నారు. తన తల్లి జీవిత ప్రయాణం నుంచి తాను ఎంతో నేర్చుకున్నానని గుర్తుచేశారు. అధ్యక్ష అభ్యర్థిత్వాన్ని అధికారికంగా స్వీకరిస్తూ డెమోక్రటిక్ పార్టీ నేషనల్ కన్వెన్షన్ లో కమలా హ్యారిస్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'రొమ్ము క్యాన్సర్ ను నయం చేసే సైంటిస్టు కావాలని మా అమ్మ కల. అదే లక్ష్యంతో 19 ఏళ్ల వయసులో సప్తసముద్రాలు దాటి భారత్ నుంచి కాలిఫోర్నియాకు వచ్చింది. చదువు పూర్తయిన తర్వాత ఆమె తిరిగి ఇంటికెళ్లి పెళ్లి చేసుకోవాల్సింది. కానీ, తలరాత మాత్రం వేరేగా ఉంది. జమైకాకు చెందిన డొనాల్డ్ హ్యారిస్ తో మా అమ్మకు పరిచయం ఏర్పడి.. అది ప్రేమగా మారింది. వారిద్దరూ పెళ్లి చేసుకున్నారు. తన జీవితం, భవిష్యత్తుపై మా అమ్మ ఎప్పుడూ సొంత నిర్ణయాలే తీసుకునేది. నన్ను, చెల్లి మాయను కూడా అలాగే తీర్చిదిద్దింది" అని కమలా తల్లితో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు."అన్యాయం గురించి ఫిర్యాదు చేయడం కాదు.. చేతనైతే అలా జరకుండా ఏదైనా చేయాలి అని మా తల్లి నేర్పింది. ఏపనిని సగంలో పూర్తి చేయొద్దని సూచించింది. మా అమ్మను రోజూ మిస్ అవుతూంటా. ఇప్పుడు ఇంకా ఎక్కువగా గుర్తొస్తున్నారు. ఆమె పైనుంచి నన్ను చూస్తూ నవ్వుతూ ఉంటారని ఆశిస్తున్నా" అని కమలాహారిస్ ఒకింత ఉద్వేగానికి లోనయ్యారు. "అందరూ వర్కింగ్ పేరెంట్స్ లానే మా అమ్మ కూడా మమ్మల్ని పెంచేందుకు చాలా కష్టపడ్డారు. రక్తసంబంధం ద్వారా కాదు.. ప్రేమ ద్వారానే కుటుంబం ఏర్పడుతుందని ఆమె నిరూపించారు" అని హ్యారిస్ తెలిపారు.

నలుగురికి తీవ్ర గాయాలు..తక్షణ చర్యలకు సీఎం ఆదేశం

అనకాపల్లి సెజ్‌లో.. మరో ప్రమాదం

నలుగురికి తీవ్ర గాయాలు.. తక్షణ చర్యలకు సిఎం ఆదేశం



అనకాపల్లి,ఆగస్ట్23(పీపుల్స్ మోటివేషన్):

అచ్యుతాపురం ప్రమాద ఘటన మరువక ముందే అనకాపల్లి జిల్లాలో మరో ప్రమాదం చోటు చేసుకుంది. పరవాడ జవహర్ లాల్ నెహ్రూ ఫార్మాసిటీలోని సినర్జిన్ యాక్టివ్ ఇన్‌గ్రెడియంట్స్ సంస్థలో గురువారం రాత్రి రసాయనాలు కలుపుతుండగా నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. తోటి కార్మికులు వెంటనే క్షతగాత్రులను విశాఖలోని ఇండస్ ఆస్పత్రికి తరలించారు. గాయపడ్డ వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. పరిశ్రమ బి - బ్లాక్‌లోని మొదటి అంతస్తులో ఈ ఘటన చోటు చేసుకుంది. 6 కిలో లీటర్ల రియాక్టర్‌లో కెమికల్ నింపి ఛార్జింగ్ చేస్తుండగా ఈ ప్రమాదం

- మిగతా 6లో..

సెజ్ బాధితులకు జగన్ పరామర్శ

ప్రభుత్వ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లుగా ఉంది

అచ్యుతాపురం ఘటన బాధాకరమని వ్యాఖ్య

6

నేపాల్‌లో నదిలోకి దూసుకెళ్లిన బస్సు

14మంది భారతీయ పర్యాటకుల మృతి

ఖాట్మండ్,ఆగస్ట్23(పీపుల్స్ మోటివేషన్) :

నేపాల్‌లో మరో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. భారత పర్యటకులు ప్రయాణిస్తున్న ఓ బస్సు నదిలోకి దూసుకెళ్లింది. తనాహున్ జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులున్నారు. వీరంతా భారతీయులే. వీరిలో 14 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర నంబరు ప్లేట్‌తో ఉన్న ఓ ట్రావెల్స్ బస్సు శుక్రవారం ఉదయం నేపాల్ లోని పొఖారా నుంచి కాఠ్‌మాండూ వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. కొండల ప్రాంతంలో అదుపు తప్పి మర్స్యాంగ్డీ నదిలో పడిపోయింది. ఈ సమాచారమందుకున్న ఆర్మీ, రెస్క్యూ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రయాణికుల్లో ఇప్పటివరకు 16 మందిని కాపాడగా.. మరో 14 మంది మృతదేహాలను గుర్తించినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. గల్లంతైన వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదంపై ఉత్తరప్రదేశ్ రిలీఫ్ కమిషనర్ స్పందించారు. స్థానిక అధికారులతో మాట్లాడి సమాచారం తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ఈ ఏడాది జూన్‌లోనూ నేపాల్ లో ఇలాంటి దుర్ఘటన చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడటంతో రెండు బస్సులు నదిలో పడిపోయాయి. ఈ ఘటనలో ఏడుగురు భారతీయులు సహా 60 మందికి పైగా ప్రయాణికులు గల్లంతయ్యారు.

గ్రామసభల ద్వారానే అభివృద్ధికి ప్రణాళికలు

బాధ్యతగా పనిచేయాలన్నదే కూటమి లక్ష్యం

చంద్రబాబు సమర్థతోనే అప్పుల నుంచి బయటపడగలం

'స్వర్ణ గ్రామ పంచాయతీ' పేరిట నిర్వహించిన సభలో పవన్

వైకాపా పాలనలో.. పంచాయతీ వ్యవస్థ నిర్వీర్యం

అన్నమయ్య,ఆగస్ట్23(పీపుల్స్ మోటివేషన్) :

రాజకీయాలకు అతీతంగా రాష్ట్రాభివృద్ధి కోసం ఆలోచించామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. గ్రామాలకు ఏం కావాలనేదానిపై చిత్తశుద్ధితో ఆలోచిస్తేనే మంచి జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి, స్వర్ణ గ్రామాలు చేసుకోవాలనేదే లక్ష్యమన్నారు. గ్రామాలు పచ్చగా ఉంటే మనమంతా హాయిగా ఉంటామన్నారు. అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు మండలం మైసూరువారిపల్లెలో 'స్వర్ణ గ్రామ పంచాయతీ' పేరిట నిర్వహించిన గ్రామ సభలో పవన్ కళ్యాణ్ పాల్గొని మాట్లాడారు. గ్రామాభివృద్ధికి ఏం చేయాలన్న అంశంలో గ్రామసభ చాలా ముఖ్యం. ఉన్న నిధులను కూడా దారి మళ్లించిన పరిస్థితి గతంలో చూశాం. గత ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసింది. దీని బలోపేతానికి అన్ని చర్యలు చేపడుతున్నాం అన్నారు. వైసీపీ హయాంలో పంచాయతీ వ్యవస్థ నిర్వీర్యమైందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. 75 శాతం గ్రామాల్లో వైసీపీకి చెందిన సర్పంచ్‌లే ఉన్నారన్నారు. రాష్ట్రస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు.. ప్రతి ఒక్కరూ రాష్ట్ర అభివృద్ధి కోసమే కృషి చేయాలని పవన్ పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగానే అభివృద్ధే కూటమి లక్ష్యమని అన్నారు. దేశభక్తి పంచాయతీల నుంచే రావాలన్నారు. గ్రామస్థాయి నుంచి వచ్చిన నాయకులే జాతీయ స్థాయికి వెళ్లారన్నారు. పంచాయతీ వ్యవస్థ దేశానికి వెన్నెముక అని

- మిగతా 6లో..

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

అప్పుల్లోకి నెడుతున్న ఉచిత పథకాలు !

రుణమాఫీపై రచ్చ నడుస్తోంది. ఉచిత బస్సు పథకంపైనా విమర్శలు వస్తున్నాయి. ఆధునికంగాఅభివృద్ది చెందుతున్న ఈ కాలంలోనూ ఇంకా ఉచిత పథకాలతో ఓటు బ్యాంక్‌ను రూపొందించుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. ఇలా చేసినప్పటికీ తెలంగాణలో కెసిఆర్, ఎపిలో జగన్ మట్టి కరిచారు. ప్రజలు తాత్కాలిక తాయిలాలకు ఓటేయరని ఈ రెండు రాష్ట్రాల్లో ఫలితాలు నిరూపించాయి. అయినా ఇంకా వీటిచుట్టే పాలకులు తిరుగుతున్నారు. తాజాగా దళితబధు అమలు చేయాలంటూ కొందరు ప్రజాభవన్ ముట్టడికి యత్నించారు. రైతు రుణమాఫీపై రాష్ట్రవ్యాప్తంగా బిఆర్‌ఎస్ గురువారం ఆందోళనలకు దిగింది. ఇలా తమ థకాలను అమలు చేయాలని రెచ్చగొట్టేలా చేస్తున్నారు. ఎపిలో జగన్ కూడా ఇలాంటి ప్రయత్నాల్లోనే ఉన్నారు. ఇక్కడ బిఆర్‌ఎస్, ఎపిలో వైకాపా ఒకే రకమైన రాజకీయంతో సాగుతున్నారు. నిజానికి ఉచిత పథకాలు రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని దివాళా తీస్తున్నా..ఎవరు కూడా ప్రశ్నించడం లేదు. ఎందుకిలా అని ప్రశ్నించడం లేదు. లబ్ది పొందుతున్న వారు ఎలాగూ ప్రశ్నించరు. విపక్షాలకు కూడా ఓట్లు కావాలి గనక ప్రశ్నించడం లేదు. ఇక పన్నులు కట్టేవారు కూడా ప్రశ్నించడం లేదు. మేధావులు కూడా నిలదీయడం లేదు. ఇలా అయితే రాజకీయ పార్టీలు ఓట్ల వేటలో చేస్తున్న పథకాలు, పందేరాలతో రాష్ట్రాలు అప్పులో ఊబిలో కూరుకుపోవడం ఖాయం. ఇప్పటికే తెలంగాణ, ఎపిల్లో ఇలాంటి దుస్థితి నెలకొంది. కోలుకోలేని విధంగా రెండు తెలుగు రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకు పోయాయి. రాజకీయ పార్టీల ఉచిత పథకాల హామీలపై సుప్రీంకోర్టు గతంలోనే కీలక వ్యాఖ్యలు చేసింది. అయినా రాజకీయ పార్టీలు దేశ ఆర్థిక వ్యవస్థను, అభివృద్దిని దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగడం లేదు. సరికదా ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేసి పథకాలను అమలు చేస్తున్నారు. బిసిలకు లక్షరూపాయల పథకం, దళితబందు పేరుతో పదిలక్షల పందేరం అన్నీ కూడా ఆర్థిక దివాళాకు హేతువు కాగలదు. ఎపిలో అయితే జగన్ పథకాలను ప్రకటిండం, నగదు బదిలీలు చేపట్టడం నిత్యకృత్యంగా మార్చుకుని రాష్ట్రాన్ని కోలుకోలేని విధంగా అప్పుల్లో కూరుకునేలా చేశారు. దీనికి ఎక్కడో ఒకచోట చెక్ పడాల్సింది. డబ్బులు పంచే పథకాల బదులు అభివృద్ది పథకాలపై దృష్టి సారించాలి. ఇబ్బడి ముబ్బడిగా డబ్బులను నేరుగా ఓటర్లకు బదిలీ చేసే ప్రక్రియను ఆపకుంటే దేశం ఆర్థికంగా దివాళా తీస్తుంది. అభివృద్ది కుంటుపడుతుందని గుర్తించాలి. డబ్బులు పంచడమే అభివృద్ది అంటూ చేస్తున్న ప్రకటనలకు ఇకనైనా చెల్లు చీటీ చెప్పాలి. ఉచిత పథకాలు, నగదు బదిలీలు, పేదలపేరుతో చేసే పందేరాల విషయంలో సమతుల్యం పాటించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయ పడినందున మనం అత్యున్నత న్యాయస్థానానికి గౌరవం ఇవ్వాలి. ప్రజాస్వామ్య దేశంలో ఒక అంశంపై చర్చించి చివరకు నిర్ణయం తీసుకోవాల్సింది పార్లమెంటేనని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఆనాటి చీఫ్ జస్టిస్ ఎన్.వి. రమణ పునరుద్ఘాటించిన నేపథ్యంలో దీనిపై పార్లమెంట్ విస్తృతంగా చర్చించాలి. ఏది ఉచితమో ఏది అనుచితమో చర్చించేందుకు విస్తృత ప్రజాభిప్రాయం సేకరించాలి. గ్రామస్థాయి వరకు వివిధ రాజకీయ పార్టీలు చేస్తున్న పందేరాలపై చర్చ చేయాలి. ప్రజలు కూడా నిర్భయంగా చర్చించాలి. రాజకీయ పార్టీలు, మేధావులు, ప్రజలు, ఆర్థిక నిపుణలు ఎవరికి వారు తమ స్థాయిలో చర్చించి ఏది ఉచితమో..ఏది అనుచితమో..ఏది అవసరమో చర్చచేయాలి. విపక్షాలు కూడా ఉచితాలను ప్రకటించి ఓట్లు పొందాలన్న కక్కుర్తిలో పడి ఏదిపడితే అదే అన్నట్లుగా హామీలు గుప్పిస్తున్నారు. ఢిల్లీ, కర్నాటకలో ఇలా హామీలు గుప్పించి అధికారం పొందారు. కానీ ఇదే సందర్భంలో అభివృద్ది పూర్తిగా ఆగిపోయింది. ప్రజలే ఈ విషయంలో సరైన నిర్ణయం తీసుకోవాలి. ఉచితంగా డబ్బులు అందుతున్నాయి గదా అనుకుంటే..పన్నుల

రూపంలో మన జేబులు దోచేస్తున్న తీరును గుర్తించడం లేదు. తాము కష్టపడి పన్నుల రూపంలో కడుతున్న డబ్బులను ఉచితం పేరుతో ఇష్టానుసారంగా పంచిపెడుతూ రాజకీయ లబ్ది పొందుతున్న పార్టీలను దూరం పెడితే అసలు సమస్యే రాదు. ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోకుండా రాజకీయ పార్టీలు అమలు చేసే ఉచిత పథకాలను నియంత్రించేలా కేంద్ర ఎన్నికల సంఘం కూడా ఏదో నిర్ణయం తీసుకోవాలి. చట్టబద్దంగా ఇలాంటి ఉచిత పథకాలపై నియంత్రణకు దిగాలి. లేకుంటే పాలన అంటే పంచడం అన్నదే పనిగా పెట్టుకో గలరు. పార్లమెంటులో చర్చ చేసి ఉచిత పంపకాలపై ఆంక్షలు విధించాలి. దేశ ఆర్థిక పరిస్థితులు, ప్రజల సంక్షేమం గురించి ఆసక్తి ఉన్నవారు వీటిని దృష్టిలో ఉంచుకొని సూచనలు చేయాల్సిన సమయం ఆసన్న మైంది. ఉచిత పథకాలపై దేశవ్యాప్తంగా చర్చ మొదలు పెట్టాల్సి ఉంది. అలా వచ్చిన సూచనలను పార్లమెంటు ముందు పెడితే అక్కడ చర్చించి అయినా చట్టం చేస్తారేమోనని భావించాలి. ఇలాంటి

విషయాల గురించి ప్రస్తావించడం ద్వారా దేశంలో ఓ అవసరమైన చర్చకు ఇప్పుడు నాంది పలకాలి. అయితే చర్చలకు దూరంగా ఉంటున్న మోడీ ప్రభుత్వం ఈ విషయంలోనూ చర్చకు ముందుకు వస్తుందన్న అవకాశం లేదని గతేడాదిగా చూస్తున్నాం. కానీ ఇప్పటికీ నిజాయితీగా ఉన్న నేతలు దీనిపై చర్చ చేస్తే మంచిది. తమ డబ్బులను పందేరం చేస్తున్న నేతల తీరుపై రచ్చబండల్లో ప్రజలే చర్చించాలి. ఉచిత పథకాల అమలును ఎంతవరకు విచారించ వచ్చున్న చర్చ జరగాలి. అభివృద్ధి పనులు, మౌలిక వసతులను పక్కనపెట్టి కేవలం ఉచిత పథకాల కోసం డబ్బు ఖర్చుపెట్టడాన్ని మెజార్టీ ప్రజలు తప్పు పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదరికంలో మగ్గేవారి జీవనోపాధులు గుర్తించి వారిని పైకి తీసుకుని రావడంలో తప్పు లేదు. చిన్నచిన్న పరికరాల లాంటివి ఇవ్వడంవల్ల వారి జీవితంలో పెద్ద మార్పు కనిపిస్తుంది. అయితే ఆర్థిక పరిస్థితులను తెలుసుకోకుండా అమలు చేసే వాగ్దానాలను అనుమతించ కూడదని రాజకీయ పార్టీలు గుర్తించాలి. అలాగే ఉచిత పథకాలు అన్నవి పూర్తిగా ప్రభుత్వాల విచక్షణాధికార పరిధిలోని అంశమని చెప్పడానికి వీల్లేదు. ఏ రాష్ట్రమైనా ఉచిత పథకం అమలు చేస్తుంటే ప్రజలు కూడా వద్దని అనలేరు. ఉచిత పథకాలు అమలు చేయకూడదని కేంద్రం చట్టం చేస్తే..అది చట్టబద్దతకు లోబడి ఉండాల్సి వస్తుంది కనుక జాతీయస్థాయిలో దీనిపై చర్చించాలి. అధికారంలోకి వచ్చిన పార్టీ అమలుచేసే ఉచిత పథకాల గురించి ఆర్థిక సమర్థత కూడా ముఖ్యం. అందుకే ఉచితాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవాలి.

బిజెపిలో ఎదగలేకపోతున్న కొత్తతరం

మోడీ ద్వయం గుప్పిట్లో పార్టీ యత్రాంగం

న్యూఢిల్లీ,ఆగస్ట్23(పీపుల్స్ మోటివేషన్):

భారతీయ జనతాపార్టీ ఇప్పుడు కొత్త రూపు సంతరించుకుంటోంది. నవతరం ముందుకు రావడంతో సిద్దాంతపరమైన నిబద్దతలకు అవకాశం లేని కొత్త తరం దూసుకు వస్తోంది. దీనికితోడు గత దశాబ్దకాలంగా మోడీకి తిరుగులేదన్నట్లుగా పార్టీని గుప్పిట పెట్టుకున్నారు. దీంతో ఇప్పుడు మోడీ తరవాత ఎవరంటే... సమాధానం లేదు. అధికారమే పరమావధిగా ఇందులోని నేతలు ఆరాట పడుతున్నారు. గత పదేదేళ్లుగా పాదం మోపిన మోడీ ద్వయం ఇక పార్టీలో తమకు తిరుగులేని విధంగా చేసుకున్నారు. విధాన నిర్ణయాలన్నీ ఇప్పుడు కేవలం మోడీ ద్వయం కనుసన్నల్లోనే సాగుతున్నాయి. వారిని కాదని ఏ ఒక్క నిర్ణయం కూడా జరగడం లేదు. గడ్కరీ లాంటి సీనియర్ నేతల మాటలకు కూడా విలువ లేదని మొన్న పార్లమెంట్ సమావేశాల చర్చ సందర్భంగా తేలిపోయింది. ఆయన సూచించిన బీమా పథకాల జిఎస్టీని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ నిర్ద్వందగా తోసిపుచ్చారు. ఇకపోతే అంతేగాకుండా పాతతరం నేతలకు మెల్లగా ఉద్వాసన పలికారు. ఇందులో భాగంగా వాజ్‌పేయ్, అద్వానీ నాటి నేతలను గౌరవంగా పక్కకు తప్పించారు. ఈ క్రమంలో ఇప్పటికే అద్వానీ వృద్ధాప్యం కారణంగా ఇంటికే పరిమితం అయ్యారు. ఆయనకు కనీసం రాష్ట్రపతి పదవి కూడా కట్టబెట్టకుండా కక్ష తీర్చుకున్నారు. అలాగే మురళీమనోహర్ జోషి, సుమిత్రా మహాజన్ లాంటి వారు దూరంగా ఉన్నారు. సుష్మాస్వరాజ్, అరుణ్ జైట్లీ లాంటి వారు గతించారు. ఉపరాష్ట్రపతిగా పదవీ విరమణ చేయడంతో వెంకయ్య నాయుడు ఇక పార్టీ

కార్యకలాపాల్లో పాల్గొనలేకుండా చేశారు. ఇక మిగిలిందల్లా..రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీలు మాత్రమే. ఇప్పటికే శతృఘ్ను సిన్హా, యశ్వంత్ సిన్హాలు బయటకు పోయారు. అరుణ్ శౌరి లాంటి వారు అడ్రస్ లేదు. మధ్యప్రదేశ్ సిఎం శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కూడా మధ్యప్రదేశ్నుంచి కేంద్రంలోకి రప్పించారు. ఈ క్రమంలో రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీలు ఈ దఫా వరకు మంత్రులుగా కొనసాగుతారు. తరవాత వీరు కూడా పార్టీకి దూరం కావడం ఖాయమని గుర్తించాలి. ఇప్పటికే పార్టీలో వీరికి పెద్దగా ప్రాధాన్యం లేదు. ఈ క్రమంలో పార్టీ పునర్వ్యవస్తీకరణ తీరు చూస్తే మనకు వారి వ్యూహం అర్థం కాగలదు. అనేక సంవత్సరాల పాటు ఏర్పడిన వరుస ఖాళీలను భర్తీ చేయకుండా, అత్యున్నత స్థాయి పార్టీ వేదికలను పునర్వ్యవస్థీకరించింది. పార్లమెంటరీ బోర్డులోనూ, కేంద్ర ఎన్నికల కమిటీలోనూ కొన్ని కొత్త మొఖాలు చేరాయి. అతిరథమహారథులు అనుకున్నవారంతా పక్కకుపోయారు. ఆరెస్సెస్‌కు వీరవిధేయుడైన నితిన్ గడ్కరీని తొలగించడం ఇప్పటికైతే జరక్కపోవచ్చు. ఆయనకు స్వతంత్రంగా పనిచేసుకొనే మంత్రి అనీ, సమర్థుడనీ విపక్షాల్లో సైతం మంచిపేరున్నది. రాష్ట్రస్థాయిని దాటి వేగంగా జాతీయస్థాయికి ఎదిగిపోతున్న యోగి ఆదిత్యనాథ్‌కు అడ్డుకట్టవేయాలంటే మరో ఠాకూర్ నాయకుడు ఉండాల్సిందే కదా అని కొందరు అంటున్నారు. పార్టీలోని మిగతావారంతా మోదీ, అమిత్ షా తరువాతేనని స్పష్టం చేయదల్చుకున్నారు. ఆయా రాష్ట్రాల్లో పార్టీ రాజకీయ ప్రయోజనాలను నిలబెట్టు కుంటూనే పార్టీలో తమ పట్టును మోడీ, అమిత్ షాలు నిలుపుకున్నారు. మధ్యప్రదేశ్ చౌహాన్‌ను వదిలేయడం వెనుక పార్టీకి కొత్తరక్తం అవసరం కంటే, పాతతరాన్ని వదిలించుకొనే లక్ష్యం కనిపిస్తోంది. యూపీ యోగిని ప్రమోట్ చేయకుండా పార్టీ పెద్దలిద్దరూ వదిలేస్తారని ఎవరూ అనుకోలేదు. ఇప్పుడు యోగి విజయంతోనే, రేపు మోదీ అంటూ మొన్నటి యూపీ ఎన్నికల్లో అమిత్ షా బహిరంగంగా ప్రకటించిన విషయం తెలిసిందే. మోదీ తరువాత ఆయనే అని అంతా అనుకుంటున్న తరుణంలో పార్టీ అధినాయకత్వం ఈ చర్యద్వారా ఆయనకూ, ప్రజలకూ స్పష్టమైన సందేశం ఇవ్వదల్చుకున్నట్టుంది. ఈశాన్యం నుంచి శర్బానంద్ సోనోవాల్ ఎంపిక వెనుక కూడా రాజకీయాలు ఉన్నాయి. సోనోవాల్‌కు స్థానం కల్పించడమంటే అసోం సిఎం శర్మను హద్దుల్లో ఉంచడం కోసమే అని అర్థం చేసుకోవాలి. పార్టీలో తమ ఆధిపత్యంతో సాగేలా చర్యలు తీసుకున్నారు. కొందరు కొత్తతరం నేతలకు అవకాశాలు ఇచ్చారు. తెలంగాణ నుంచి లక్ష్మణ్‌కు అవకాశం ఇవ్వడం ఇందులో భాగమే. ఇకముందు అనేక రకాల మార్పులు చోటుచేసుకోగలవు.

తెల్లవారికి గుండె చూపిన ధీరుడు

రాజకీయాల్లో ప్రముఖ నేతగా గుర్తింపు
టంగుటూరి ప్రకాశం పంతులుగారి జయంతి

ఒంగోలు,ఆగస్ట్23(పీపుల్స్ మోటివేషన్):

ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా పనిచేసిన టంగుటూరి ప్రకాశం పంతులు ఆగస్టు 23, 1872న ఇప్పటి ప్రకాశం జిల్లా కనుపర్తిలో జన్మించారు. ప్రముఖ స్వాతంత్య్ర సమరయోధునిగా, రాజకీయ నాయకుడిగా పేరుపొందిన ప్రకాశం పంతులు బ్రిటీష్ కాలంలో మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకి కెదురుగా గుండె చూపించి ఆంధ్రకేసరిగా ప్రసిద్ధి చెందారు. మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రిగా,1940, 50లలోని ఆంధ్ర రాజకీయాల్లో ప్రముఖంగా వెలుగొందిన వ్యక్తుల్లో ప్రకాశం ఒకడు. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణాయక పాత్ర పోషించాడు. ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా పదవులు నిర్వహించిన ప్రకాశం 1957, మే 20న పరమపదించారు. దాదాపు అర్ధశతాబ్ది పాటు దక్షిణాది చరిత్రను ప్రభావితం చేసిన ప్రజానేత టంగుటూరి ప్రకాశం పంతులుగారు దక్షిణాన యావత్ ప్రజానీకంతో ప్రకాశానికున్న చొరవ, చనువు, వాత్సల్యం మరె వరికీ లేదు. పదవిలో ఉన్నా పదవిలో లేకున్నా, కొన్ని సందర్భాలలో పదవులను తృణప్రాయంగా వదిలిపెట్టినా ప్రజా సంక్షేమమే ఊపిరిగా జీవించాడు. తిరుగుబాటుతనం, అన్యాయాన్ని ఎదిరిం చడం, నిజాన్ని నిర్భయంగా చెప్పడం, మనసా క్షిగా వ్యవహరించడం ఆయనకు బాల్యంనుంచే అబ్బిన సహజ లక్షణాలు.లండన్‌లో బారిష్టరు చదువు తున్న రోజులలో సిగార్ తాగి చిన్న ఉపన్యాసం ఇవ్వమని చెప్తే తల్లికిచ్చిన వాగ్దానం కోసం 'నేను పొగత్రాగి ఈ ఉపన్యాసం ఇవ్వమని చెప్తే తల్లికిచ్చిన వాగ్దానం కోసం 'నేను పొగత్రాగి ఈ ఉపన్యాసం ఇవ్వను' అని కచ్చితంగా చెప్పి ఆ దేశంలోనే చరిత్ర సృష్టిం చాడు.రాజమండ్రిలో ఉద్దండులను ఓడించి ఛైర్మన్ కావడం, మద్రాస్‌లో జడ్జిలను సైతం అప సవ్యంగా వ్యవహరిస్తుంటే ఎదురుతిరిగి సవ్యమా ర్గాన తేవడం, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా 2,000 మంది ఖైదీలను రాష్ట్ర అవతరణ సంద ర్భంగా అందరినీ విడుదల చేయడం లాంటివి తన సాహసోపేతమైన పనులు. 1907 నుంచి 1921 వరకూ మద్రాస్ న్యాయస్థానంలో తొలి తెలుగు బారిష్టర్‌గా, అయ్యర్ల, అయ్యంగార్ల సామ్రాజ్యాన్ని ఛేదించి వారికి ధీటుగా నిలబడి 'లాడమ్' మ్యాగజైన్ కొని న్యాయస్థానంలో జరిగే వక్రమార్గాలను నిర్దాక్షిణ్యంగా విమర్శించి, ప్రచు రించి ప్రిన్స్ ఆఫ్ మద్రాస్‌గా ఖ్యాతి చెందాడు. 1921లో మద్రాస్‌లో లక్షలు సంపాదించే లాయరు వృత్తిని వదిలేసి స్వాతంత్య్రోద్యమంలో దూకిన మొట్టమొదటి ప్రఖ్యాత తెలుగు బారిష్టర్ ప్రకాశం కావడం గమనార్హం. జమీందారీ రద్దుకు ఆయన ఆద్యుడైనారు. తన సంపాదనను తృణప్రాయంగా వదులుకుని స్వరాజ్య పత్రికను నిర్వహించారు.ఆ పత్రిక ఆ రోజుల్లో ప్రభుత్వం గుండెల్లో రైళ్లు పరుగెత్తిం చింది. కాంగ్రెస్ సంస్థ అవినీతికి నెలవుగా మారిం దని భావించి దాన్నుంచి వైదొలిగి ప్రజా పార్టీ స్థాపించారు. 1952 ఎన్నికల్లో ఆంధ్ర దేశ మంతటా తిరిగి ప్రముఖులంద రినీ ఓడించారు. కర్నూలు రాజధా నిగా ఎంచుకోవడంలో పంతులు గారి దూరదృష్టి తొలుత అందరికీ అర్థం కాలేదు. కేవలం 13 నెలల కాలంలో అద్భుత నిర్ణయాలు అనేకం తీసుకు న్నారు. అందులో ముఖ్యమైనవి వెంకటేశ్వర విశ్వ విద్యాలయ స్థాపన, ప్రకాశం బ్యారేజీ, గుంటూ రులో హైకోర్టు స్థాపన, ఖైదీల విముక్తి, రైతులు, చేనేత కార్మికులపై పన్నుల ఎత్తివేత వీటిలో కొన్ని ఉదాహరణలు మాత్రమే.

ప్రత్యేక హోదాపై పట్టుదల ఏదీ

కేంద్రాన్ని నిలదీయలేకపోయిన పార్టీలు
విభజనతో జరిగిన నష్టాన్ని ఎలా పూడుస్తారు

కర్నూలు,ఆగస్ట్23(పీపుల్స్ మోటివేషన్):

పార్లమెంట్ సాక్షిగా హామీయిచ్చినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా వచ్చి ఉంటే.. ఈ పాటికే చాలా మార్పులను చూసి ఉండేవాళ్లం. లక్షల ఉద్యోగాలు వచ్చి ఉండేవి. ఈ తొమ్మిదేళ్లలో ఎన్నో పరిశ్రమలు, హోటళ్లు, ఆస్పత్రులు కట్టేవాళ్లు, చదువుకునే యువతకు భరోసా వచ్చేది... కానీ అధికారంలో ఉన్నవారు మోసం చేయడంతో ఆ పరిస్థితిని మనం చూడలేక పోతున్నామని సిపిఎం నేత గఫూర్ అభిప్రాయపడ్డారు. కడప ఉక్కు కోసంఎంతగానో పోరాడినా దానిని సాధించకుండానే పోయామని అన్నారు. గతంలో ఎన్నో పోరాటాలు చేసినా కలసి రాకపోవడం, అధికార పార్టీ కలవక పోవడం వల్ల కేంద్రం అలుసుగా తీసుకుందన్నారు. విభజనతో జరిగిన నష్టాన్ని ప్రత్యేక హోదాతో మాత్రమే పూడ్చ గలమని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు చిన్ని అన్నారు. ఇకపోతే ప్రత్యేక హోదాకోసం యువత కలిసి రావాలని, నిరంతరాయంగా ప్రత్యేక హోదా వచ్చేవరకు పోరాటాలు కొనసాగించాలన్నారు. విభజనతో జరిగిన నష్టాన్ని ప్రత్యేక హోదా మాత్రమే పూడ్చగలదు. అందుకే మన హక్కును సాధించుకోవడానికి నిరంతరాయంగా, ఐక్యంగా పోరాడుదామని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా అందరం కలిసికట్టుగా పోరాడం. ప్రత్యేక హోదా కోసం ఇక్కడికొస్తే కేసులు పెడతామని విద్యార్థులను బెదిరించారు. చట్టసభలైన పార్లమెంట్, అసెంబ్లీల్లోనూ ప్రత్యేక హోదా అంశంపై ఎంపీలు, ఎమ్మెల్యేలు గట్టిగా పోరాటం చేశారు. ఇవన్నీ చేసినా పాలకులు హోదా ఇచ్చారా?..అంటే లేదని అన్నారు. కడప స్టీల్ ప్లాంట్ విషయంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దాగుడు మూతలు ఆడుతున్నాయి. ఇన్నేళ్లయినా నిర్ణయం తీసుకుండా నాన్చివేత ధోరణినే మరోమారు అవలంబించారు. ఇనుప ఖనిజం నిల్వలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి నివేదిక కోసం ఎదురుచూస్తున్నామని కేంద్ర ఉక్కు శాఖ గతంలో పేర్కొంది. మైనింగ్ లీజు, అందుబాటులో ఉన్న ఇనుప ఖనిజం వివరాలు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నుంచి తీసుకోవాలని మెకాన్ సంస్థను ఆదేశించింది. ఆ వివరాల ఆధారంగానే సాధ్యాసాధ్యాల నివేదిక రిపోర్టు తయారు చేయాల్సి ఉంటుందని పేర్కొంది. ప్రభుత్వ, ప్రైవేటు , సంయుక్త భాగస్వామ్యం తదితర మార్గాల్లో పెట్టుబడి అంశాలను కూడా అధ్యయనం చేయాలని ఉక్కు శాఖ టాస్క్ ఫోర్స్‌కు ఆదేశాలు జారీ చేసింది. అయినా ఎలాంటి పురోగతి కనిపించలేదని గఫూర్ మండిపడ్డారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

ప్రమాదపు అంచున అల్లారుదిన్నే బ్రిడ్జి





బ్రిడ్జి పరిస్థితి పట్టించుకోని అధికారులు

దేవనకొండ, ఆగస్టు 23 (పీపుల్స్ మోటివేషన్) :-

దేవనకొండ మండలంలోని దేవనకొండ గ్రామం పక్కన అలారుదిన్నే గ్రామంలో బ్రిడ్జి విషయానికొస్తే హంద్రీ నిండి తాండమాడుతున్నటువంటి సందర్భంలో రోడ్డు బ్రిడ్జి విషయానికొస్తే హంద్రీ బ్రిడ్జి ఈ బ్రిడ్జి బ్రిటిష్ కాలంలో నిర్మాణమైనదని ఈ బ్రిడ్జి రెండు సంవత్సరాల కిందటే బ్రిడ్జికి ఇరుపక్కల ఉన్నటువంటి రక్షక గోడలు కడ్డీలు ఇరిగి పోయినాయి రోడ్డులో ప్రయాణించే బస్సులు గానీ రోడ్డుమీద ప్రయాణించే చిన్న పిల్లలు గాని రోడ్డుమీద ప్రయాణించే బస్సులు గాని రోడ్డుమీద ప్రయాణించే మూగజీవులయితేనేమి ఈ విధముగా రోడ్డుమీద నిత్యము రద్దీగా ఉన్నటువంటి ఆదోని హైవే రోడ్డు మరో విధముగా చెప్పాలంటే బళ్లారి హైవే రోడ్లు నిత్యము హెవీ లోడ్ లారీలు ప్రయాణించే ఇటువంటి హైవే రోడ్డు బ్రిడ్జి పరిస్థితి ఆ ఘోరంగా ఆందోళనకరంగా మారింది ఈ విషయాన్ని పదేపదే పేపర్లో వచ్చినప్పటికీ ఏ అధికారి కూడా దీని మీద నిగా ఉంచడం లేదు ఏ అధికారి కూడా దీని మీద జాగ్రత్త చూపకుండా ఉన్నారు. అలా దీన్ని హంద్రీ బ్రిడ్జిలో అదుపుతప్పి పడిపోతే శవము గాజులదిన్నె ప్రాజెక్టు లో తేలుతుంది ఇటువంటి ఆందోళనకరంగా ఉన్న ఈ బ్రిడ్జి గురించి అధికారులు పట్టించుకోకపోవడం ప్రజలకు చాలా బాదకరంగా ఉన్నది కాబట్టి హంద్రీ బ్రిడ్జిపై పొంగిపొర్లుతున్న ఈ సమయంలో కూడా అధికారులు ప్రమాదకరంగా పట్టించుకోకపోతే ఈ విషయంపై కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్తామని ప్రజలు వాపోతున్నారు.

విద్యార్థులకు నైపుణ్యాలు కల్పించడమే స్కిల్ డెవలప్మెంట్ లక్ష్యం..

వివేకానంద డిగ్రీ కళాశాలలో సాఫ్ట్ స్కిల్స్ ఉచిత శిక్షణ విజయవంతం

Unnati
UNXT

కోడుమూరు, ఆగస్టు 23 (పీపుల్స్ మోటివేషన్):-

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ (స్కిల్ డెవలప్మెంట్) ఆధ్వర్యంలో ఉన్నతి ఫౌండేషన్ నుంచి కోడుమూరు వివేకానంద డిగ్రీ కళాశాలలో గత 40 రోజుల నుంచి సాఫ్ట్ స్కిల్స్ పై ఉచిత శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ శుక్రవారం తో ముగిసింది. కళాశాల కరస్పాండెంట్ శేఖర్, ప్రిన్సిపల్ విజయ్, కామర్స్ అధ్యాపకులు యం వీరేష్ లు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చొరవతో కళాశాలలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఉన్నందున విద్యార్థులకు ఎన్నో నైపుణ్య శిక్షణలు ఇవ్వగలుగుతున్నామన్నారు. ప్రస్తుతం మా స్కిల్ సెంటర్లో ట్యాలీ, ఎమ్మెస్ ఆఫీస్ ఇలాంటి సర్టిఫికేషన్ కోర్సులు జరుగుతున్నాయన్నారు. పేద విద్యార్థులు డబ్బులు పెట్టి బయట నేర్చుకునే పరిస్థితి లేదన్నారు. ఈ స్కిల్ సెంటర్ ద్వారా ఉచితంగా అనేక రకాల నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. శిక్షణ అనంతరం ధ్రువపత్రాలు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సాఫ్ట్ స్కిల్స్ ఉచిత శిక్షణను 50 మంది కి పైగా విద్యార్థులు ఉపయోగించుకున్నారు. ఇలాంటి స్కిల్స్ కోర్సులు మరెన్నో ఉపయోగించుకోవాలని విద్యార్థులకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ వై వీరేష్, సాఫ్ట్ స్కిల్ శిక్షకులు హరి కుమార్ పాల్గొన్నారు.

నేటి యువతకు ఆదర్శం ఆంధ్ర కేసరి

పత్తికొండ, ఆగస్టు 23 (పీపుల్స్ మోటివేషన్):-

ప్రధానోపధ్యాయురాలు భ్రమరాంబ పతికొండ పట్టణంలో ఉన్న జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపధ్యాయురాలు భ్రమరాంబ ఆధ్వర్యంలో ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు గారి 152 వ జయంతి నీ ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదట ఆంధ్ర కేసరి చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హెడ్మాస్టర్ భ్రమరాంబ మాట్లాడుతూ ప్రకాశం పంతులు ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి గా పనిచేసారుఅని తె లిపారు. ఈయన నీతికి నిజాయితీకి నిలువుటద్దం అన్నారు. తను ఆదర్శ వంతమైన జీవితాన్ని గడిపారు. ఆయన బ్రిటిష్ పరిపాలనకు వ్యతిరేకంగా ఉద్యమం నడిపారు. నేటి యువతకు ఆదర్శం ఆయన అన్నారు. ముఖ్యంగా నేటి రాజకీయ నాయకులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

కుంకునూరు గ్రామంలో గ్రామ సభ నిర్వహణ

గ్రామ సభల ద్వారా ప్రజల సమస్యలకు పరిష్కారం



దేవనకొండ, ఆగస్టు 23 (పీపుల్స్ మోటివేషన్):-

శుక్రవారం రోజు కుంకనూరు గ్రామంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో మరియు గ్రామీణ శాఖ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సూచనలలో వీరభద్ర గౌడ్ ఆదేశాల మేరకు ఇంకనూరు గ్రామంలో గ్రామా సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ తాసిల్దార్ గ్రామ సర్పంచ్ గ్రామ పెద్దలు,మరియు ఎంపిటీసీ మరియు వార్డ్ సభ్యులు పంచాయితీ సెక్రటరీ మరియు సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు టీడీపీ జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. గ్రామంలో సమస్యలు రోడ్లు, త్రాగు నీటి సమస్య మరియు డ్రైనిజ్ కాలువలు సిసి రోడ్ల సమస్య గ్రామ సభలొ చెప్పడం జరిగింది ఆయా విభాగాలకు సంబంధించిన అధికారులు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా గ్రామ సభ ద్వారా గ్రామీణ ఉపాధి హామీ ద్వారా 87 పనులను ఒకేసారి ఈ కార్యక్రమం ద్వారా ఆమోదం పొందే విధంగా చేయడం జరిగింది ఈ గ్రామసభ నిర్వహణ ద్వారా ప్రజలకు ముఖ్యమైన పనులను మొదలు పెడతామని సంవత్సరానికి కొన్ని పనులను దశలవారీగా పూర్తి చేస్తామని తెలియజేశారు అదేవిధంగా ఈ గ్రామ సభ ద్వారా వచ్చిన ప్రజల యొక్క సమస్యలను వెంటనే తీరుస్తామని డిప్యూటీ తాసిల్దారు తెలియజేశారు.

మానసిక ఒత్తిడిలో డాక్టర్లు

న్యూఢిల్లీ : చికిత్సలతో ప్రజల ప్రాణాలను, ఆరోగ్యాన్ని రక్షించే వైద్యులు మానసిక ఒత్తిడులతో ఇబ్బందులు ఎందుకొంటున్నారు. ముఖ్యంగా మహిళా వైద్యులు మానసిక ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్నారని, వివక్ష, లైంగిక వేధింపులకు కూడా గురవుతున్నారని పలు సంస్థలు తమ నివేదికల ద్వారా తెలుపుతున్నాయి. తీవ్రమైన ఒత్తిడిని తట్టుకోలేక చివరికి బలవన్మరణానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాయి. సాధారణ ప్రజలతో పోలిస్తే మహిళా వైద్యుల్లో ఆత్మహత్యలు 76 శాతం అధికంగా ఉన్నాయని గుర్తు చేశాయి. ఆత్మహత్యల నివారణకు తక్షణమే చర్యలు చేపట్టాలని, మహిళా వైద్యులకు అండగా నిలిచి వారికి మద్దతు ఇవ్వాలని సూచించాయి. వియన్నా యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు 20 దేశాలకు సంబంధించిన సమాచారాన్ని అధ్యయనం చేశారు. దీనిని బీఎంకే జర్నల్లో ప్రచురించారు. మహిళా వైద్యులు ఆత్మహత్యలకు పాల్పడకుండా తోటి వైద్య సమాజం తక్షణ చర్యలు చేపట్టాలని అధ్యయనం సూచించింది. 1960 నుండి ఈ సంవత్సరం వరకూ ఆత్మహత్య చేసుకున్న మహిళా వైద్యుల సమాచారాన్ని అది విశ్లేషించింది. మొత్తంగా చూస్తే వైద్యుల్లో ఆత్మహత్యల రేటు తగ్గుతున్నప్పటికీ మహిళా వైద్య సిబ్బందిలో ఈ ముప్పు అధికంగా ఉన్నదని, సాధారణ ప్రజలతో పోలిస్తే 76 శాతం ఎక్కువగా మహిళా వైద్యులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని పరిశోధకులు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ సంస్థలు జరిపిన 39 అధ్యయనాలను వారు విశ్లేషించారు.

గ్రామసభ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్

హొలుగుంధ/ఆలూరు, ఆగస్టు 23 (పీపుల్స్ మోటివేషన్):-

ఎల్లార్తి గ్రామం పంచాయతీ సర్పంచ్ కురువ చామండీశ్వరి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో స్పెషల్ ఆపిసర్ రామలీల మాట్లాడుతూ.. గ్రామం లో ఉన్న సమస్యలు గుర్తించి 2024-2025సంవత్సరలు ఉపాధి హామీ పనులు గుర్తించి సీసీ రోడ్డు డ్రానేజి బిటి రోడ్డు గ్రామ సభలో సర్పంచ్ అధ్యక్షుతన తీర్మానం చేస్తాం అన్నారు ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ శేషప్ప ఉపాధి సిబ్బంది పుల్లయ్య సచివాలయం సిబ్బంది గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించాలి

CITU
vivo V29
Pattikonda, Andhra Pradesh 23-Aug-2024, 11:27

పత్తికొండ, ఆగస్టు 23 (పీపుల్స్ మోటివేషన్):-

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామసభలను పత్తికొండ గ్రామపంచాయతీ ఆఫీస్ నందు జరగడం జరిగింది ఈ సమావేశంలో సిపిఎం పార్టీ కార్యదర్శి రంగారెడ్డి నాయకులు చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు గారికి వినతిపత్రం అందించడం జరిగింది గ్రామాల్లో వలసలు వెళ్లకుండా నివారించాలని ఉద్దేశంతో చేపట్టినటువంటి ఉపాధి హామీ పథకంలో ఉన్నటువంటి కూలీలకు కింది పనులు చేపట్టాలని ఒకటి చిన్న సన్న గారు రైతుల భూముల్లో రాళ్లు వేరువేట కార్యక్రమాన్ని చేపట్టాలని స్మశాన వాటిక అభివృద్ధి పనులు చేపట్టాలని అదేవిధంగా చెరువు పూడికతీత పనులు చేపట్టాలని యంత్రాలతో పనులు చేయించకూడదని ఇంకా దాదాపు చాలా రకాలైనటువంటి పనులున్నాయి వాటిని కూలీల ద్వారా చేసికాపాడాలని కూలీలను ఆదుకోవాలని ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ వినతి పత్రంఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు తాజ్ ప్రభాకర్ గోపాల్ రమేష్ పాల్గొనడం జరిగింది.

గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్

పత్తికొండ ఆగస్టు 23 (పీపుల్స్ మోటివేషన్):-

పత్తికొండ మండలం మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కొమ్ము దీపిక అధ్యక్షతన శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కే. ఈ. శ్యాం కుమార్ పాల్గొన్నారు. ఉపాధి హామీ పథకంలో చేపట్టవలసిన విధివిధానాలపై అధికారులతో కలిసి చర్చించారు. కార్యక్రమంలో కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ తెదేపా అధ్యక్షులు తిక్కరెడ్డి, సిఐ జయన్న, ఈవో నరసింహులు, ఎంపీడీవో కవిత తదితరులు పాల్గొన్నారు.

సిటిజన్ నాలెడ్జ్ బోర్డు
గ్రామ సభ

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

బళ్లారికి వెళ్లే హైవే వంతెన(బ్రిడ్జి)ను పరిశీలించిన ఆలూరు ఎమ్మెల్యే



ఆలూరు, ఆగస్టు 23 (పీపుల్స్ మోటివేషన్):-

శుక్రవారం ఆలూరు నియోజకవర్గ హాలహర్వి మండలం చింతకుంట దగ్గర ఉన్న వంతెన తెగిపోవడం తో హుటాహుటిగా వంతెనను పరిశీలించిన ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే విరుపాక్షి ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరుపాక్షి మాట్లాడుతూ వాహనదారులు,ప్రయాణికులు ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశ్యంతో గత కొన్ని సంవత్సరాలుగా ఆలూరు నియోజకవర్గం , హాలహర్వి మండలం నుంచి చింతకుంట మీదుగా బళ్లారి రాకపోకలు వచ్చే వాహనదారులు వర్షాకాలంలో వర్షపు నీరు వరదగా వచ్చి, అవతలి వాహనాలు ఇవతలికి రాలేక ఎక్కడికక్కడే ట్రాఫిక్ జామ్ అయ్యి,వాహనాలు గంటల కొద్ది,నిలబడిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. ఈ సమస్యను పైస్థాయి అధికారులకు తెలియజేసి, వెంటనే మరమ్మతులు చేపట్టాలి అని అధికారులకు తెలియజేసారు ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొనడం జరిగింది అని తెలియజేశారు.

ఏపీలో కీలక కార్యక్రమానికి శ్రీకారం చుడుతోంది కూటమి సర్కార్

గ్రామ సభలో పాల్గొన్న నియోజకవర్గ జనసేన ఇన్చార్జి వెంకప్ప

దేవనకొండ, ఆగస్టు 23 (పీపుల్స్ మోటివేషన్):-

13,326 గ్రామసభలు పెట్టి ఎన్డీఏ ప్రభుత్వం నిజమైన గ్రామ స్వరాజ్యం నిర్మాణ దిశగా అడుగులు వేస్తుందని ఆలూరు నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ తెర్నేకల్లు వెంకప్ప తెలిపారు. ఇవాళ అన్ని గ్రామ పంచాయతీల్లో ఒకేసారి సభలు నిర్వహించింది. ఉపాధి హామీ పనులకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సభల ద్వారా ఆమోదం పొందేందుకు దాదాపు 87 పనులను ఒకేసారి ఈ కార్యక్రమం ఆమోదం పొందేలా చేపడుతోంది. తెర్నేకల్లు గ్రామంలో సభ నిర్వహించడం జరిగింది అందులో భాగంగా గ్రామంలోని పెద్దలతో కలిసి కొన్ని సమస్యలపై చర్చించడం జరిగినది కొన్ని సమస్యలు ఒక కొలిక్కి రావడం జరిగినది మరికొన్ని సమస్యలు పరిష్కార దిశగా ముందుకు పోతున్నామని ఆయన తెలిపారు.గ్రామంలో ప్రధానంగా నీటి సమస్య పై చర్చించాం రెండవ సమస్యగా సిసి రోడ్లను నిర్మించుకునే దిశగా అడుగులు వేస్తున్నా మూడవది మూడవది ఒరిజిట్టు ఊరి చుట్టూ హంద్రీనీవా వంక పారుతున్న భూగర్భ జలాలు ఇంకిపోతున్న కనుక వంకలోని ఇసుక అక్రమానికి గురికాకుండా అలాగే వంకలోని కంబ చెట్ల నివారణకు గ్రామసభ తీర్మానం చేసిందని ఆయన తెలిపారు. తెర్నేకల్ గ్రామంలో ప్రధానంగా డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నది కనుక ఆ డ్రైనేజ్ వ్యవస్థను పునర్నిర్మాణ పనులు చేపట్టేందుకు కోటి రూపాయల దాకా ఖర్చు అవుతుంది కనుక పెద్దలు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి అలాగే జిల్లా అధికారుల దృష్టికి వెళ్లే తీసుకువెళ్లే దిశగా అడుగులు వేస్తున్నామని జనసేన నాయకులు వెంకప్ప తెలియజేశారు. ముఖ్యమైన పనులు దశలివారిగా కార్యక్రమం అన్నిటికీ శ్రీకారం చూస్తామని ఒక సంవత్సరం కొన్ని ముఖ్యమైన పనులను పూర్తి చేసి అలాగే మరో సంవత్సరం కొన్ని ముఖ్యమైన పూర్తి చేసే దిశగా ముందుకు వెళ్తామని పెద్దల సహకారం పవన్ కళ్యాణ్ సహకారంతో నిజమైన గ్రామ స్వరాజ్యం నిర్మాణ స్థాపనకు కృషి చేస్తామని తెర్నేకల్లు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన ముత్తుకూరు గౌడప్ప గారి ఆశయాల సాధనకు కృషి చేస్తామని తెర్నేకల్ గ్రామాన్ని రాష్ట్రంలోని ఆదర్శ గ్రామంగా నిలుపుతామని ఆయన పత్రిక విలేకరులకు వివరించారు గ్రామ పెద్దలని సన్మానం చేసిన జనసేన నాయకుడు వెంటప్ప, తెర్నేకల్ గ్రామ అభివృద్ధి పై అధికారులు ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్లాలని జనసేన నాయకుడు వెంకప్ప అన్నారు.

మండల సమగ్రాభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయించాలి

eesha | Devanakonda | 2024.08.23 11:50

గ్రామాలలో మెరుగైన మౌలిక వసతుల ఏర్పాటుకు తక్షణ చర్యలు తీసుకోవాలి

విద్య,వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాలి

గ్రామ సభలలో సిపిఐ ప్రతినిధి బృందం వినతి పత్రాలు అందజేత

దేవనకొండ, ఆగస్టు 23 (పీపుల్స్ మోటివేషన్):-

దేవనకొండ మండల సమగ్ర అభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయించి, గ్రామాల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎం. నరసరావు, రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు వై. కండప్ప లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల వ్యాప్తంగా నిర్వహించిన గ్రామ సభల సందర్భంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నల్లచెలిమల, గుడిమిరాళ్ల, పి.కోటకొండ, కరివేముల, పాలకుర్తి, కుంకనూరు, దేవనకొండ తదితర గ్రామ సభలలో వినతిపత్రాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల నందు సిసి రోడ్ల నిర్మాణం చేపడుతూ డ్రైనేజీ కాలువ లు నిర్మించాలన్నారు. గ్రామాలలో నెలకొన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. గత సంవత్సరం నెలకొన్న కరువు నేపథ్యంలో మంజూరు చేసిన పంట నష్టపరిహారం నిధులు ఇంతవరకు రాని పెండింగ్లో ఉన్న పరిహారం నిధులను రైతుల ఖాతాలకు జమ చేయాలన్నారు. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కల్పన కోసం ఆయా గ్రామాల పరిధిలో వనరుల లబ్ధి పట్ల శ్రద్ధ చూపాలన్నారు. మండలంలో మోడల్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. మండల కేంద్రంలో గల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం (పి.హెచ్.సి) నందు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు కొనసాగేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని దేవాలయాలకు చెందిన ఆవులు ప్రధాన రహదారుల పై సంచరించడం వలన ఆవులకు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న దృష్ట్యా ఆవుల సంరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో సచివాలయాలు ఉన్నప్పటికీ ప్రజల సమస్యలు పరిష్కారం కాక మండల కేంద్రానికి రావడం జరుగుతుందన్నారు. రైతు, ప్రజా సమస్యలు సచివాలయ పరిధిలోనే పరిష్కారమయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇల్లు, ఇళ్ల స్థలాలు, అన్ని రకాల పెన్షన్లు మంజూరు చేయాలన్నారు. దేవనకొండ మండల సమగ్ర అభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయించి మండల అభివృద్ధి కోసం చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి వి. రాజశేఖర్, సిపిఐ మండల నాయకులు సి. బజారి, హరిచంద్ర, బాలాజీ, నరసింహులు, జహంగీర్ భాష, వెంకట రాముడు ఆచారి, శ్రీనివాసులు, అబ్బాస్, కేసన్న, రంగస్వామి, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు భాస్కర్, రామాంజనేయులు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయండి

జూనియర్ సివిల్ జడ్జి ఎంఎస్ భారతి

పత్తికొండ, ఆగస్టు 23 (పీపుల్స్ మోటివేషన్):-

సెప్టెంబర్ 14న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను జయప్రదం చేయాలని పత్తికొండ జూనియర్ సివిల్ జడ్జి ఎంఎస్. భారతి కోరారు. శుక్రవారం స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయం లో జూనియర్ సివిల్ జడ్జి ఎంఎస్ భారతి న్యాయవాదులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి భారతి మాట్లాడుతూ.... రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు లో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 14న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. న్యాయవాదులు తమ పరిధిలో రాజీ అయ్యే అవకాశం ఉన్న కేసులను గుర్తించి, కక్షిదారులతో మాట్లాడి వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగస్వామి, ప్రధాన కార్యదర్శి మహేశ్, కోశాధికారి రాజశేఖర్, న్యాయవాదులు సత్యనారాయణ, హుల్తెన్న, ఈరన్న, నాగభూషణరెడ్డి, రమేశ్ బాబు, మల్లికార్జున, నాగేష్, నరసింహయ్య, సురేంద్ర, కృష్ణయ్య, జటంగిరాజు, రవి ప్రకాష్,బాలభాష, వెంకటేశ్వర్లు, ప్రసాద్ బాబు, దామోదర ఆచారి, సూరజ్ నబి, భాస్కర్, పంపాపతి, హరిక్రిష్ణ ,మధు, రజాక్ పాల్గొన్నారు.

యువ స్పందన సొసైటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకి వినతి

పత్తికొండ, ఆగస్టు 23 (పీపుల్స్ మోటివేషన్):-

నియోజవర్గ కేంద్రమైన పత్తికొండలో నెలకొన్న ప్రధాన సమస్యల గురించి శుక్రవారం గ్రామపంచాయతీ ఆవరణలో జరిగిన గ్రామసభ యందు ఎమ్మెల్యే కే.ఈ. శ్యాం కుమార్ కి స్పందన సొసైటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు లక్ష్మన్న, సెక్రటరీ నాగరాజు మాట్లాడుతూ... పట్టణంలో రోడ్డు విస్తరణ చేసి ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని, పత్తికొండలో ప్రభుత్వ పాలిటెక్నిక్ మరియు ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఏర్పాటు చేసి, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ మంజూరు చేసి పత్తికొండను ఎడ్యుకేషన్ హబుగా తీర్చిదిద్దాలని కోరారు. ముఖ్యంగా పత్తికొండ, ఆలూరు నియోజకవర్గాలలోని బాలికల కోసం పత్తికొండ లో మహాత్మ జ్యోతిరావుపూలే బీసీ బాలికల గురుకుల పాఠశాల ఏర్పాటు మరియు పత్తికొండ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగాచేసి రోగులకు మెరుగైన సేవలందిలా చూడాలన్నారు. అలాగే పత్తికొండ, ఆలూరు నియోజకవర్గాలలో అధికంగా టమోటా పంటను సాగు చేస్తున్నారని, పత్తికొండలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. పత్తికొండ చుట్టుపక్కల భూమిలో అధికంగా ఫ్లోరైడ్ ఉందని, జల జీవన్ మిషన్ ద్వారా ప్రజలకు తాగునీటి సదుపాయం కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీజీ సెంటర్ ఏర్పాటు చేసి విద్యార్థులకు ఉన్నత చదువుకు దోహదపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ స్పందన సొసైటీ సభ్యులు రమేష్, శీను, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

ఎన్డీఏ ప్రభుత్వ సారథ్యంలో గ్రామ స్వరాజ్యం చూద్దాం

ఒకే రోజు రాష్ట్రంలో 13,326 గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించడం గ్రామాల అభివృద్ధికి పునాదిగా చెప్పవచ్చు...

ఉపాధి హామీ పథకంలో విప్లవాత్మకు మార్పులు తీసుకురావడంవల్ల గ్రామాలలో పేదరికం తగ్గుతుంది

గ్రామాలు స్వయం శక్తి పోషకాలుగా అభివృద్ధి చెందాలన్నదే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ధ్యేయం

ప్యాపిలి, ఆగష్టు 23 (పీపుల్స్ మోటివేషన్):-

ప్యాపిలి మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరిగినది

నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలమేరకు ఆధ్వర్యంలో, గ్రామ సర్పంచ్ సభాధ్యాక్షతన గ్రామ సభను నిర్వహించడం జరిగింది. గ్రామాలే దేశానికి వెన్నెముక అనే నినాదంతో గ్రామాలు సాధికారత సాధిస్తేనే రాష్ట్రం మరియు దేశం అభివృద్ధి వైపు పయనిస్తాయని ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి దేశ ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవంతో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గ్రామాలను అభివృద్ధి పదం వైపు నడిపించాలని ఏకకాలంలో ఒకేసారి 13,326 గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించి గ్రామాలలో ఉన్న ప్రధాన సమస్యలను గుర్తించి ఆయా సమస్యలకు పరిష్కారం చూపే విధంగా మరియు 4500 కోట్ల నిధులతో 87 రకాల పనులతో గ్రామీణ అభివృద్ధి జరిగేలా 54 లక్షల కుటుంబాలకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఉపాధి కల్పించే లాగా ఈరోజు గ్రామసభలు నిర్వహించడం జరుగుతుంది.. గతంలో వైకాపా ప్రభుత్వం గ్రామపంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసి సర్పంచులను రబ్బరు స్టాంపులుగా తయారు చేసి పంచాయితీలకు నిధులు లేకుండా చేసింది నేడు ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ పంచయితీలపై ప్రత్యేక శ్రద్ధ కనపరిచి వాటికి నిధులు కూడా విడుదల చేసి సర్పంచుల గౌరవాన్ని పెంచడం జరిగిందని అన్నారు.ఫ్యామిలీ మండల కేంద్రంలో ఎంపీడీవో పజిల్ రెహమాన్, జెడ్పిటిసి మెంబర్ శ్రీరామ్ రెడ్డి, ప్యాపిలి మండల సర్పంచ్ సివిటి లక్ష్మీదేవి, నడిగడ్డ నాగేంద్ర, జనసేన నాయకులు చంద్ర, జలదుర్గంలో ఆర్ ఈ నాగరాజు, కేసి.మద్దిలేటి,రమణ గౌడ్, ఏపీవో రవీంద్ర, పంచాయతీ సెక్రెటరీ నాగయ్య, చంద్రపల్లిగ్రామంలో లక్ష్మీనారాయణ యాదవ్, కలచట్ల గ్రామంలో టిడిపి మండల అధ్యక్షుడు గండికోట సుబ్బయ్య, కల చెట్లప్రసాదు,జనసేన ,టీడీపీ,బీజేపీ నాయకులు కార్యకర్తలు వీరమహిళలు తదితరులు పాల్గొనడం జరిగింది.

'తమిళగ వెట్రి కళగం 'కొత్త జెండా

ఆవిష్కరించిన తమిళనటుడు విజయ్

చెన్నై: ప్రముఖ తమిళ కథానాయకుడు విజయ్ రాజకీయాల్లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. 'తమిళగ వెట్రి కళగం ' పేరుతో ఈ ఏడాది ఆయన కొత్త పార్టీని ఏర్పాటుచేశారు. తాజాగా ఆ పార్టీకి సంబంధించి జెండాను ఆవిష్కరించారు. చెన్నైలో తన పార్టీ కార్యాలయంలో విజరు ఈ జెండాను ఎగురవేశారు. ఎరుపు, పసుపు రంగుల్లో ఉన్న ఈ జెండాపై మధ్యలో వాగాయి పువ్వుకు రెండు ఏనుగులు అటూ, ఇటూ ఉన్నాయి. తమిళ సంప్రదాయం ప్రకారం ఈ పువ్వును విజయానికి గుర్తుగా అభివర్ణిస్తారు. జెండాతో పాటు పార్టీ గీతాన్ని కూడా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన తల్లిదండ్రులతో పాటు మద్దతుదారులు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గన్నారు. అనంతరం కార్యకర్తలతో కలిసి విజరు ప్రతిజ్ఞ చేశారు. ”మన దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన యోధులను, తమిళ నేల నుంచి వెళ్లి మన హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన అసంఖ్యాక సైనికులను ఎప్పటికీ గుర్తుంచుకుంటాం. కులం, మతం, లింగం, ప్రాంతం పేరుతో జరుగుతున్న వివక్షను మేం తొలగిస్తాం. ప్రజలకు అవగాహన కల్పించి అందరికీ సమానహక్కులు, అవకాశాల కోసం కృషి చేస్తాం. సమానత్వం అనే సూత్రాన్ని బలంగా సమర్థిస్తాం” అని విజరు ప్రతినబూనారు. మరో రెండేండ్లలో రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ఈ పరిణామాలు కీలకంగా మారాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో విజరు రాజకీయ పార్టీని ప్రారంభించారు. అయితే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయబోనని ముందే స్పష్టం చేసిన ఆయన.. ఇతర పార్టీలకు కూడా మద్దతు ఇవ్వలేదు. 2026లో జరిగే రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో బరిలోకి దిగుతామన్న విజరు.. తాజాగా పార్టీ జెండా, ఎజెండాను ఆవిష్కరించారు. అయితే, వచ్చే ఎన్నికల్లో ఆయన ఒంటరిగా పోటీ చేస్తారా? లేదా పొత్తులకు ముందుకొస్తారా? అనేది ఇంకా స్పష్టత రాలేదు.

రైతు సమస్యల పరిష్కారానికి కమిటీ ఏర్పాటు

న్యూఢిల్లీ : హర్యానా-ఢిల్లీ సరిహద్దు శంభూ వద్ద ఏర్పాటుచేసిన బారికేడ్లను వారం రోజుల్లోగా తొలగించాలని హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాలుచేస్తూ హర్యానా ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. దీనిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు రైతుల సమస్యలను సామరస్యంగా పరిష్కరించేందుకు బహుళ కమిటీని ఏర్పాటుచేయనున్నట్లు తెలిపింది. రైతులు ఎదుర్కొంటున్న తాత్కాలిక సమస్యలను ఆ కమిటీకి తెలపాలని పంజాబ్, హర్యానా ప్రభుత్వాలను కోరింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం ఈ విషయాలను వెల్లడించింది. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు నిరసన తెలుపుతున్న రైతులతో ఈ నెల 12న సమావేశం నిర్వహించామని పంజాబ్ ప్రభుత్వం సుప్రీంకు తెలియజేసింది. జాతీయరహదారిపై ఏర్పాటుచేసిన బారికేడ్లను పాక్షికంగా తొలగించేందుకు అంగీకరించినట్లు వివరించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో రైతు ఉద్యమం సందర్భంగా 'చలో ఢిల్లీ'ని అడ్డుకునేందుకు రాష్ట్రప్రభుత్వం బారికేడ్లను ఏర్పాటుచేసిన విషయం తెలిసిందే. అయితే వాటిని వారంలోగా తొలగించాలని ఇటీవల పంజాబ్-హర్యానా హైకోర్టు ఆదేశించింది.

కోల్‌కతా హత్యాచార ఘటనతో భయం

హాస్టళ్లు వదిలి వెళ్తడంలో ఆస్పత్రి ఖాళీ

కోల్‌కతా,ఆగస్ట్23(పీపుల్స్ మోటివేషన్):

కోల్‌కతా మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో హత్యాచార ఘటన అనంతరం విద్యార్థులు తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నట్లుగా సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ ఘటనకు ముందు క్యాంపస్ హాస్టళ్లలో 160మంది మహిళా జూనియర్ డాక్టర్లు ఉండేవారని, ప్రస్తుతం 17మంది మాత్రమే ఉన్నారని విద్యార్థులు పేర్కొన్నారు. దీంతో ఆసుపత్రిలోని నర్సింగ్ హాస్టళ్లు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ఆగస్టు 9 తర్వాత చాలామంది క్యాంపస్ నుంచి ఇళ్లకు వెళ్లిపోతున్నారు. అర్ధరాత్రి దుండగులు ఆసుపత్రిపై దాడి చేసిన తర్వాత భయంతో మిగిలినవారు కూడా క్యాంపస్‌ను వదిలివెళ్లారు. ప్రస్తుతం 17మందిమి మాత్రమే ఉన్నాం.. మాకూ భయంగా ఉన్నా.. తప్పనిసరి పరిస్థితుల్లో ఇక్కడే ఉండాల్సివస్తోంది. నైట్ డ్యూటీ చేస్తున్న సమయంలో ఒంటరిగా ఉన్నప్పుడు అభద్రతగా అనిపిస్తోందని అంటూ విద్యార్థులు వాపోతున్నారు. కాలేజీ ఆసుపత్రిలో దాదాపు 700 మంది వైద్యులు ఉండగా ప్రస్తుతం 110 మంది మాత్రమే విధుల్లో ఉన్నారని, వారిలో 40మంది మహిళా డాక్టర్లు ఉన్నారని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. హత్యాచార ఘటన అనంతరం కేసుపై దర్యాప్తు జరుగుతున్న సమయంలో ఆగస్టు 14వ తేదీన కొందరు విధ్వంసకారులు కర్రలు, ఇటుకలు, రాడ్లతో ఆసుపత్రి ఆవరణలోకి దూసుకొచ్చి దాడులు చేశారు. అత్యవసర గది, నర్సింగ్ స్టేషన్, మందుల దుకాణం, ఔట్ పేషంట్ విభాగాలతో (ఓపీడీ)పాటు సీసీ టీవీలను ధ్వంసం చేశారు. ఘటన జరిగిన సమయంలో పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని ఆ సమయంలో అక్కడే నిరసన తెలియజేస్తున్న వైద్య విద్యార్థులు, జూనియర్ డాక్టర్లు ఆరోపించారు. నగర పోలీస్ కమిషనర్ వినీత్‌కుమార్ గోయల్ సైతం తమవైపూ లోపాలున్నాయని మరుసటి రోజు అంగీకరించారు.

ట్రంప్ విధానాలపై విరుచుకుపడ్డ కమలా హ్యారిస్

రిపబ్లిక్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పై ఉపాధ్యక్షురాలు, డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హ్యారిస్ విరుచుకు పడ్డారు. ట్రంప్ అనుసరిస్తానన్న విధానాలన్నీ దేశాన్ని వెనక్కి తీసుకెళ్తాయని విమర్శించారు. డెమొక్రటిక్ నేషనల్ కన్వెన్షన్ చివరి రోజున కమలా నామినేషన్ అంగీకరించారు. ఆ తర్వాత ప్రసంగించారు. ఈ ఎన్నికలు దేశచరిత్రలో చాలా ముఖ్యమైనవని పేర్కొన్నారు. ట్రంప్ అధికారంలోకి వస్తే.. ఇష్టారీతితన వ్యవహరిస్తారని మండిపడ్డారు. ఆయన నిబద్ధతలేని వ్యక్తి అని.. ట్రంప్ ని వైట్ హౌజ్ లోకి పంపితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని అన్నారు. 2020 ఎన్నికల తర్వతా జరిగిన దాడులను గుర్తిచేశారు. క్యాపిటల్ హిల్ పైనే దాడి చేసేలా ట్రంప్ రెచ్చగొట్టారని మండిపడ్డారు. సొంత పార్టీ నేతలే ఘర్షణలను నిలువరించాలని కోరినా.. ఆయన మాత్రం వాటికి మరింత ఆజ్యం పోశారని పేర్కొన్నారు. తాను మాత్రం అలా చేయబోనని.. శాంతియుతంగా అధికార బదిలీకి సహకరిస్తానని హామీ ఇచ్చారు. అధ్యక్షురాలిగా ఎన్నికైతే అమెరికా వలస విధానంలో మార్పులు చేస్తారని కమలా హ్యారిస్ అన్నారు. ఉక్రెయిన్ సహా నాటో కూటమి దేశాలకు అండగా ఉంటామని వెల్లడించారు. గాజాలో యుద్ధాన్ని ముగించాలని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అశాంతితో పోరాడాలని స్పష్టం చేశారు. 21వ శతాబ్దంలోనే అమెరికాను ఉన్నత స్థానంలో నిలుపుతానని హామీ ఇచ్చారు. చైనాను పోటీలో లేకుండానే చేస్తామన్నారు. ప్రపంచ దేశాలకు అమెరికానే నాయకత్వం వహించేలా.. బలోపేతంగా మారుస్తానని ధీమా వ్యక్తం చేశారు.

ఫ్రైడే డ్రై డే నిర్వహించిన వైద్య సిబ్బంది

దేవనకొండ, ఆగస్టు 23 (పీపుల్స్ మోటివేషన్):-

శుక్రవారం రోజు ఫ్రైడే డ్రై డే ను దేవనకొండ సచివాలయం టు పరిధిలో నీ బీసీ కాలనీలో ఈరోజు నిర్వహించడం జరిగినది ఇందులో భాగంగా నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి అలాగే కాలనీవాసులకు సీజనల్ వ్యాధుల గురించి మరియు పరిసరాల పరిశుభ్రత గురించి తెలియజేసినట్లు స్థానిక సభ్యులు ఆఫీసర్ సాయిబాబా పీఎస్సీ సూపర్వైజర్లు రంగస్వామి హనుమంతమ్మ జయలక్ష్మి మరియు ఏఎన్ఎంలు ఆశాలు ఇందులో పాల్గొని వారు తెలియజేశారు.

ఘనంగా టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు

Shot on Y15
Vivo AI camera

ఆలూరు, ఆగష్టు 23 (పీపుల్స్ మోటివేషన్):-

ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి దివంగత టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు ఆలూరు మండలంలోని అరికెర గురుకులంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాల లో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ నరసింహులు, వైస్ ప్రిన్సిపాల్ సుధాకర్ రాజు,ఉపాధ్యాయులు మనోరాజు,లక్ష్మన్న, ప్రదీప్ లు టంగుటూరి చిత్ర పటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు బ్రిటీష్ వారికి ఎదురునిలిచి తన రొమ్మును చూపించి ఇక్కడ కాల్చు దమ్ముంటే అని అన్నారని ఆయనకు ఆంధ్రకేసరి బిరుదు ఇచ్చారని గుర్తు చేశారు.మద్రాసు నుండి విడిపోయి ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు ముఖ్యమంత్రి గా పని చేశారని కర్నూల్ రాజధానిగా చేసుకున్నారని అన్నారు.కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా జర్నలిస్టుపై జరిగిన దాడిని ఖండించిన పెబ్బేర్ ప్రెస్ క్లబ్

ప్రెస్ క్లబ్
పెబ్బేరు

పెబ్బేరు, ఆగష్టు 23 (పీపుల్స్ మోటివేషన్):-

పెబ్బేరు మున్సిపల్ కేంద్రం ప్రెస్ క్లబ్బుసభ్యులు, నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలం కొండారెడ్డిపల్లిలో మహిళా జర్నలిస్ట్ సరిత, విజయరెడ్డి లపై జరిగిన దాడినివ్యతిరేకిస్తూ, అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి, ప్రెస్ క్లబ్ సభ్యులు తీవ్రంగా ఖండించారు. ప్రశ్నించే వారిని గొంతు నొక్కడం సరికాదని, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేసే మీడియా జర్నలిస్టులపై దాడి చేయడం సరికాదని, ఇలాంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలని,ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జి.బాలవర్ధన్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు బాలరాజు, ప్రధాన కార్యదర్శి పరుశరాములు, ఉపాధ్యక్షుడు కిరణ్ కుమార్ గౌడ్,భాష,నాగరాములు, రమేష్,రాము,ఎద్దుల రాము తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని షేక్ హసీనా పై ...

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా.. తిరుగుబాటు తర్వాత ఆమె భారత్ లో ఆశ్రయం పొందారు. ఈ పరిణామాల అనంతరం నోబెల్ గ్రహీత మహమ్మద్ యూనస్ నాయకత్వంలో బంగ్లా లో మధ్యంతర ప్రభుత్వం ఏర్పడింది. అయితే ఈ నూతన ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి మాజీ ప్రధాని షేక్ హసీనాతో పాటు వారి మాజీ మంత్రి వర్గ సభ్యులు, పోలీస్ ఉన్నతాధికారులతో సహా అందరిపైనా కేసులు నమోదు అవుతున్నాయి. ఇప్పటివరకు అవామీ లీగ్ అధ్యక్షురాలు షేక్ హసీనా పై 40 హత్య కేసులు నమోదయ్యాయి. ఇవి మాత్రమే కాకుండా ఆమెపై మారణ హోమం, మానవత్వం నేరాలకు సంబంధించి 7 కేసులు నమోదయ్యాయి.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

అనకాపల్లి సెజ్‌లో మరో ప్రమాదం

మొదటి పేజీ తరువాయి

జరిగింది. మ్యాన్ హోల్ నుంచి రసాయనం ఉప్పొంగి పై కప్పునకు తగిలి కార్మికులపై పడింది. ఈ ప్రమాదంలో ఝార్ఖండ్‌కు చెందిన లాల్‌సింగ్, కోహర్, రోస, విజయనగరానికి చెందిన కెమిస్ట్ సూర్యనారాయణకు గాయాలయ్యాయి. బాధితులను అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పరామర్శించారు. ఈ ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా తీశారు. వెంటనే అక్కడకు వెళ్లాలని హోంమంత్రి, ఇతర ఉన్నతాధికారులను ఆదేశించారు. ఆయన ఆదేశాలతో హోంమంత్రి ఆస్పత్రిలో బాధితులను పరామర్శించారు. ఈ నలుగురు కూడా జార్ఖండ్ వాసులుగా గుర్తించారు. ఘటన, బాధితులకు అందుతున్న సాయంపై ఎప్పటికప్పుడు సమాచారం పంపాలని అధికారులను ఆదేశించిన చంద్రబాబు ఆదేశించారు.

సెజ్ బాధితులకు జగన్ పరామర్శ

ప్రభుత్వ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లుగా ఉంది
అచ్యుతాపురం ఘటన బాధాకరమని వ్యాఖ్య

అనకాపల్లి,ఆగస్ట్23(పీపుల్స్ మోటివేషన్):

అచ్యుతాపురం ఘటన బాధాకరమని.. ప్రమాదం జరిగింది పట్టపగలైనా ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని వైఎస్ జగన్ అన్నారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ శుక్రవారం అనకాపల్లిలో పర్యటించారు. అచ్యుతాపురం ఎసెన్షియా ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదంలో గాయపడి.. అనకాపల్లిలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోన్న బాధితులను ఆయన పరామర్శించారు. ఆస్పత్రిలో వారికి అందుతున్న వైద్య సేవలపై జగన్ ఆరా తీశారు. ప్రమాదం జరిగిన తీరును బాధితులను అడిగి తెలుసుకున్నారు. పార్టీ తరఫున అండగా ఉంటామని.. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. మరోవైపు, మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.కోటి పరిహారం అందించింది. తీవ్రంగా గాయపడ్డ వారికి రూ.50 లక్షలు, స్వల్పంగా గాయపడ్డ వారికి రూ.25 లక్షల చొప్పున అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. బాధితులను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కార్మిక శాఖ మంత్రి కూడా తన దగ్గర వివరాలు లేవన్నారని.. ఎంతమంది చనిపోయారో తెలియదని చెప్పారని పేర్కొన్నారు. ఘటనా స్థలానికి అంబులెన్సులు కూడా రాని పరిస్థితి నెలకొందని.. బాధితుల్ని కంపెనీ బస్సుల్లో తీసుకొచ్చారని అన్నారు. తమ ప్రభుత్వ హయంలో ఎల్జీ పాలీమర్స్ ప్రమాదం జరిగినప్పుడు వెంటనే స్పందించామని 24 గంటల్లోపే పరిహారం అందించామని గుర్తు చేశారు. ప్రమాదంపై లోతైన దర్యాప్తు జరగాలని.. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితులకు సకాలంలో పరిహారం ఇవ్వకుంటే తానే వచ్చి స్వయంగా ధర్నా చేస్తానని.. బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని స్పష్టం చేశారు. పరిశ్రమలపై పర్యవేక్షణ ఉంటే ఈ ప్రమాదం జరిగేది కాదని అన్నారు.

హత్యాచార నిందితుడు రాయ్‌కు కస్టడీ

14 రోజుల స్యుడిషియల్ కస్టడీకి కోర్టు ఆదేశం

కోల్‌కతా,ఆగస్ట్23(పీపుల్స్ మోటివేషన్):

వైద్య విద్యార్థినిపై హత్యాచారం కేసులో ప్రధాన నిందితుడు సంజయ్‌రాయ్‌కు కోల్‌కతాలో ప్రత్యేక న్యాయస్థానం 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. సీబీఐ కస్టడీ ముగియడంతో అధికారులు నిందితుడిని భారీ భద్రత మధ్య సీల్దా సివిల్ అండ్ క్రిమినల్ కోర్టులో హాజరు పరిచారు. న్యాయస్థానం సంజయ్‌రాయ్‌కు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించడంతో.. పోలీసులు అతడిని జైలుకు తరలించనున్నారు. అలాగే, సంజయ్ రాయ్‌కు పాలీగ్రాఫ్ పరీక్ష నిర్వహించేందుకు ప్రత్యేక కోర్టు అనుమతి మంజూరుచేసింది.పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో ఆర్‌జీ కర్ ఆస్పత్రిలో ఇటీవల వైద్య విద్యార్థినిపై జరిగిన అత్యాచారం, హత్య ఘటన యావత్ దేశాన్ని దిగ్భ్రాం÷-రతికి గురిచేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఆమెపై జరిగిన ఈ దారుణం, ఆస్పత్రిపై దాడి ఘటనల నేపథ్యంలో మమతా బెనర్జీ ప్రభుత్వం తీరుపైనా విమర్శలు వచ్చాయి. మరోవైపు, ఈ దారుణం జరిగిన రోజు డ్యూటీలో ఉన్న ఆర్జీ కర్ ఆస్పత్రి, వైద్య కళాశాల మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌తోపాటు మరో నలుగురు వైద్యులను సీబీఐ విచారించింది. ఈ విచారణలో సందీప్ ఘోష్ పొంతన లేని సమాధానాలు చెప్పినట్లు తెలిసింది. దీంతో ఆయనకు లై-డిటెక్టర్ పరీక్ష నిర్వహించేందుకు సీబీఐకి కోర్టు అనుమతి మంజూరు చేసింది.

వైకాపా పాలనలో పంచాయితీ వ్యవస్థ నిర్వీర్యం

మొదటి పేజీ తరువాయి

పవన్ పేర్కొన్నారు. గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటుందని తెలిపారు. పదవులు తనకు అలంకరణ కాదని.. బాధ్యత అని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. చంద్రబాబు అపార అనుభవం ఏపీకి అవసరమని పేర్కొన్నారు.ఏపీని అప్పుల బారి నుంచి తప్పించి.. సంపద సృష్టించేందుకు చంద్రబాబు అనుభవం అవసరమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. చంద్రబాబు నుంచి నేర్చుకోవడానికి తాను ఎప్పుడూ సిద్ధమన్నారు. ప్రభుత్వ భూముల రక్షణకు సరికొత్త చట్టం తెస్తామన్నారు. ఐదేళ్లలో 20 గ్రామసభలు జరిగేలా చూస్తామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ప్రతి పంచాయతీకి సొంత భూమి ఉండాలన్నారు. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అవసరమైతే గూండా యాక్టు కూడా తెస్తామన్నారు. గ్రామాల్లో కళాశాలలు, క్రీడా మైదానాలు లేని దుస్థితి నెలకొందని వాపోయారు. ప్రభుత్వ భూములు ఉంటే నిర్మాణాలు చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వ పరంగా పంచాయతీకి ఆస్తులు లేకపోతే వ్యర్థమేనన్నారు. దాతలు ముందుకొస్తే తాను కూడా నిధులు తీసుకొచ్చి.. క్రీడా మైదానాలు ఏర్పాటు చేస్తానని పవన్ కల్యాణ్ వెల్లడించారు. బాధ్యతల నుంచి తాము పారిపోబోమని.. నిరంతరం పని చేస్తామని పవన్ తెలిపారు. అద్భుతాలు చేయడానికి చేతిలో మంత్రదండం లేదని.. గుండెల నిండా నిబద్ధత ఉందన్నారు. చంద్రబాబు అనుభవం ఏపీకి అవసరమని తాను చాలా సభల్లో చెప్పానన్నారు. అప్పుల్లో ఉన్న రాష్టాన్ని గ్టటెక్కించగలిగేది ఒక్క చంద్రబాబేనన్నారు. లక్షల మందికి ఒకటో తేదీనే పెన్షన్లు ఇవ్వగలిగారని చంద్రబాబును పవన్ ప్రశంసించారు. తన కంటే బాగా ఆలోచించగలిగేవాళ్ల వెంట నడిచేందుకు తానెప్పుడూ సంకోచించబోనన్నారు. పరిపాలన అనుభవం ఉన్న చంద్రబాబు నుంచి ఎంతో నేర్చుకోవాలనే తపను తనకు ఉందన్నారు. ప్రజల కోసం కూలీ మాదిరిగా పనిచేసేందుకు తాను సిద్ధమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. 13,326 పంచాయతీలు బలపడితే రాష్ట్ర అప్పులన్నీ తీర్చగలం. బాధ్యతల నుంచి మేం పారిపోం.. నిరంతరం పనిచేస్తాం. అద్భుతాలు చేయడానికి చేతిలో మంత్రదండం లేదు.. గుండెల నిండా నిబద్ధత ఉంది. సీఎం చంద్రబాబు అనుభవం ఆంధ్రప్రదేశ్‌కు అవసరమని చాలా సభల్లో చెప్పా. అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని గట్టెక్కించగలిగేది ఒక్క చంద్రబాబే. లక్షలమందికి ఒకటో తేదీనే పింఛన్లు ఇవ్వగలిగారు. నాకంటే బాగా ఆలోచించ గలిగేవాళ్ల వెంట నడిచేందుకు నేనేమీ సంకోచించను. పాలనానుభవం ఉన్న చంద్రబాబు వద్ద నేర్చుకోవాలనే తపన నాకుంది. ప్రజల కోసం కూలీ మాదిరిగా పనిచేసేందుకు నేను సిద్ధం. వారికి కష్టమొస్తే అండగా ఉంటా. పదవి నాకు అలంకారం కాదు.. బాధ్యతగా ఉంటా. ప్రతి పంచాయతీకి సొంత భూమి ఉండాలి. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే సహించేది లేదు. అవసరమైతే గూండా యాక్ట్ తెస్తాం. ప్రభుత్వ పరంగా పంచాయతీకి ఆస్తులు లేకపోతే వ్యర్థమే. గ్రామాల్లో క్రీడా మైదానాలు కూడా లేని పరిస్థితి ఉంది. దాతలు ముందుకొస్తే నేను కూడా నిధులు తీసుకొచ్చి క్రీడా మైదానాలు ఏర్పాటు చేస్తా. రాయలసీమ నుంచి వలసలు నివారిస్తాం. ఉపాధి అవకాశాలు పెంచుతాం. వలసలను అరికట్టేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ వర్సిటీ తీసుకొస్తాం' అని పవన్‌కల్యాణ్ అన్నారు. ఇకపోతే మైసూరువారిపల్లె సర్పంచ్ కారుమంచి సంయుక్తపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రశంసలు కురిపించారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నికలంటేనే భయపడే సమయంలో ఆమె బరిలో నిలిచి విజయం సాధించారన్నారు. 'స్వర్ణ గ్రామ పంచాయతీ' పేరుతో రైల్వేకోడూరు మండలం మైసూరువారిపల్లెలో నిర్వహించిన గ్రామసభలో పవన్ మాట్లాడారు. 'వైకాపా ప్రభుత్వం పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసింది. ఎన్నికల సమయంలో రోడ్లపైకి రావాలంటేనే అందరూ భయపడే పరిస్థితి. అత్యంత ప్రతికూల పరిస్థితుల్లో నిలబడి సంయుక్త విజయం సాధించారు. మిలిటరీలో పనిచేసిన భర్తను కోల్పోయి ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఆమె భావించారు. నిజంగా అది నా గుండెను కదిలించింది. సంయుక్త పట్టుదల చేసి ఇలాంటి ఆడబిడ్డలు రాజకీయాల్లో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నా. ఆమె గెలిచాక చాలా ఆనందంగా అనిపించిందని పవన్ కల్యాణ్ అన్నారు.

మూగజీవాల సంరక్షణలో ప్రభుత్వం నిర్లక్ష్యం

పశువులకు వ్యాధులు సోకితే సరైన చర్యలు లేవు
సిఎం రేవంత్‌కు హరీష్ రావు లేఖ

హైదరాబాద్,ఆగస్ట్23(పీపుల్స్ మోటివేషన్):

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు లేఖ రాశారు. వ్యవసాయంలో దన్నుగా నిలుస్తూ, పాడిసంపదతో అదనపు ఆదాయాన్ని సమకూర్చే మూగజీవాల సంరక్షణపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడం శోచనీయమని మండిపడ్డారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో హరీష్‌రావు మీడియాతో మాట్లాడుతూ... పశుసంవర్ధక శాఖ కూడా సీఎం వద్దే ఉన్నప్పటికీ మూగజీవాల మౌనరోదనను మాత్రం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలకు వ్యాధులు సోకితే తగిన వైద్యం అందించేందుకు ప్రభుత్వ పశువైద్యశాలల్లో మందులు లేని దుస్థితి నెలకొందని అన్నారు. ఎమ్జ్గం÷న్సీ మందులు సహా పెయిన్ కిల్లర్స్, విటమిన్స్, యాంటీ బయాటిక్స్ వంటి అన్ని రకాల మందుల సరఫరా 9 నెలలుగా నిలిచిపోయిందని అన్నారు. పాలిచ్చే జీవులకు పొదుగు వాపు, గాలి కుంటు వ్యాధులు సోకితే ఒక్కో మూగ జీవిపై పాడి రైతులు రెండు వేల దాకా ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు. ఇది వారికి అదనపు ఆర్థిక భారమవుతుందని చెప్పారు. మూగజీవాల్లో అంతర పరాన్న జీవులను నివారించేందుకు మూడు నెలలకు ఒకసారి నట్టల నివారణ మందులను తప్పనిసరిగా వేయాల్సి ఉంటుందని చెప్పారు. 9 నెలల నుంచి నట్టల నివారణ మందులు సరఫరా చేయకపోవడంతో కాలేయం, జీర్ణాశయం, చిన్నపేగు భాగాల్లో పరాన్న జీవులు చేరి రక్తహీనతకు గురి చేస్తున్నాయని అన్నారు. రోగ నిరోధకశక్తి తగ్గి మూగజీవాలు బలహీనంగా మారుతున్నాయన్నారు. వ్యాధుల బారిన పడ్డ జీవులు ఆస్పత్రుల్లో మందుల కొరత కారణంగా సకాలంలో వైద్యం అందక మృత్యువాత పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు వాహన ఉద్యోగులు సకాలంలో వేతనాలు అందక నానా అవస్థలు పడుతున్నారని అన్నారు.కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన చెందుతున్నారని చెప్పారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం ఒక్కసారి కూడా సమీక్ష నిర్వహించకపోవడం మూగజీవుల సంరక్షణపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని నిరూపిస్తుందన్నారు. నిర్లక్ష్యం వీడి తగిన చర్యలు తీసుకోవాలని హరీష్‌రావు కోరారు.

మూగజీవాల్లో అంతర పరాన్న జీవులను నివారించేందుకు మూడు నెలలకు ఒకసారి నట్టల నివారణ మందులను తప్పనిసరిగా వేయాల్సి ఉంటుంది. 9 నెలల నుంచి నట్టల నివారణ మందులు సరఫరా చేయకపోవడంతో కాలేయం, జీర్ణాశయం, చిన్నపేగు భాగాల్లో పరాన్న జీవులు చేరి రక్తహీనతకు గురి చేస్తున్నాయి. దీంతో రోగ నిరోధకశక్తి తగ్గి మూగజీవాలు బలహీనంగా మారుతున్నాయి. దీంతో వ్యాధుల బారిన పడ్డ జీవులు ఆసుపత్రుల్లో మందుల కొరత కారణంగా సకాలంలో వైద్యం అందక మృత్యువాత పడుతున్నాయి. పశువైద్యశాలల్లో మందులు లేకపోవడంతో మూగజీవాలకు చికిత్స అందించలేక పోతున్నామని, తప్పనిసరి పరిస్థితిలో మందుల చిట్టీ రాసి బయట కొనుగోలు చేసుకోవాలని సూచిస్తున్నట్లు వెటర్నరీ డాక్టర్లు సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనారోగ్యం పాలైన మూగజీవాల వద్దకే వైద్య సిబ్బంది వచ్చి తక్షణ చికిత్స అందించేందుకు గాను 1962 నెంబర్ తో పశువైద్య సంచార వాహనాలను బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇది దేశానికి రోల్ మోడల్ గా నిలిచింది. దీనిపై ప్రశంసలు కురిపించిన కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాల్లో అమలు చేయాలని సూచించింది. అంతటి గొప్ప కార్యక్రమ నిర్వహణను మీ ప్రభుత్వం గాలికి వదిలేసింది. సంచార వాహనాల్లో మందుల కొరత కారణంగా అత్యవసర పరిస్థితుల్లో మూగజీవుల ప్రాణాలు కాపాడాలనే సదాశయం నీరుగారిపోతున్నది. మరోవైపు వాహన ఉద్యోగులు సకాలంలో వేతనాలు అందక నానా అవస్థలు పడుతున్నారు. కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన చెందుతున్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు మీరు గాని, ఉన్నతాధికారులు గానీ ఒక్కసారి కూడా సమీక్ష నిర్వహించకపోవడం మూగజీవుల సంరక్షణ పట్ల మీ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని నిరూపిస్తున్నది. ఇప్పటికే గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని అటకెక్కించారు, చేపల పంపిణీని ఆలస్యం చేస్తున్నారు. ఇప్పుడు మందులు సరఫరా చెయ్యక మూగజీవాల మరణాలకు కారణమవుతున్నారు. వానాకాలంలో వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి నిర్లక్ష్యం వీడి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను అని లేఖలో పేర్కొన్నారు.

కాళేశ్వర మిషన్ ముందుకు ఎస్ఇ ఫజల్

హైదరాబాద్,ఆగస్ట్23(పీపుల్స్ మోటివేషన్):

కాళేశ్వరం కమిషన్ ముందు నీటి పారుదల శాఖ సీడీవో ఎస్ఈ ఫజల్ విచారణకు హాజరయ్యారు. జస్టిస్ పీసీ ఘోష్ ఆయన్ను ప్రశ్నించారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలను ఫజల్ వెల్లడించారు. మేడిగడ్డ ఆనకట్ట నిర్మాణంలో సీకెంట్ ఫైల్‌కు వెళ్లాలని కాళేశ్వరం సీఈ చెప్పారన్నారు. సుందిళ్ల రెండో బ్లాక్-ఏలో అదనపు 6 వెంట్లు డిజైన్‌లో లేవని తెలిపారు. మంత్రివర్గ నిర్ణయం మేరకు తర్వాత అదనపు వెంట్లు వేసినట్లు చెప్పారు. కాళేశ్వరం సీఈ నివేదిక మేరకు క్రాస్ సెక్షన్స్ ఆమోదించామన్నారు. ఆనకట్టల నిర్మాణ స్థలాన్ని పరిశీలించకుండానే వాటిని ఆమోదించినట్లు చెప్పారు. మరోవైపు సీడీవో విశ్రాంత ఈఎన్సీ నరేందర్‌రెడ్డి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు రెండో రోజు విచారణకు హాజరయ్యారు. గురువారం నాటి విచారణకు కొనసాగింపుగా 2 లేఖలను కమిషన్‌కు అందజేశారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
శనివారం । ఆగస్టు । 24 । 2024

ఇంగ్లండ్, భారత్.. పూర్తి షెడ్యూల్ ఇదే..!

వచ్చే ఏడాది భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య జరగనున్న మ్యాచ్‌ల షెడ్యూల్‌ను ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) ప్రకటించింది. భారత పురుషుల, మహిళల జట్లు జూన్ 2025లో ఇంగ్లాండ్‌లో పర్యటించనున్నాయి. పురుషుల జట్టు జూన్ 20 నుండి ఆగస్టు 4, 2025 వరకు ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను ఆడనుండగా, మహిళల జట్టు జూన్ 28 నుండి జూలై 12 వరకు ఐదు టెస్ట్ మ్యాచ్‌లలో పాల్గొంటుంది. దీంతో పాటు ఈసీబీ చారిత్రాత్మక మ్యాచ్‌ని ప్రకటించింది. ఇది భారత్, ఇంగ్లండ్ మహిళల జట్ల మధ్య జరగనుంది. క్రికెట్ మక్కా లార్డ్స్ మైదానం ఈ మ్యాచ్‌కు వేదిక కానుంది. 2026లో భారత్ ఇంగ్లండ్‌లో వన్-ఆఫ్ మ్యాచ్ కోసం పర్యటిస్తున్నప్పుడు లార్డ్స్ తన తొలి మహిళల టెస్టు మ్యాచ్‌కు ఆతిథ్యం ఇస్తుందని ఐజదీ తెలిపింది. లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్ 210 ఏళ్ల చరిత్రలో మహిళల టెస్టు నిర్వహించడం ఇదే తొలిసారి. ఈ మ్యాచ్ 2026 వేసవిలో జరుగుతుంది. లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్ 1814లో స్థాపించబడింది. అయితే మొదటి అంతర్జాతీయ మ్యాచ్ 21 జూలై- 23 జూలై 1884 మధ్య జరిగింది. దీంతో పాటు వెస్టిండీస్‌తో జరిగే షెడ్యూల్‌ను కూడా ఈసీబీ ప్రకటించింది. వెస్టిండీస్ మహిళల, పురుషుల జట్లు సంయుక్తంగా పర్యటించనున్నాయి. దీంతో పాటు జింబాబ్వేతో మే 22 నుంచి మే 25 వరకు నాటింగ్‌హామ్‌లో ఏకైక టెస్టు మ్యాచ్ జరగనుంది. జూన్ 20 నుంచి 24 వరకు లీడ్స్‌లో ఇంగ్లండ్‌తో టీమిండియా తొలి టెస్టు మ్యాచ్ ఆడనుంది. దీని తర్వాత భారత జట్టు రెండవ మ్యాచ్ జూలై 2-6 వరకు బర్మింగ్‌హామ్‌లో జరుగుతుంది. జూలై 10-14 వరకు లార్డ్స్‌లో మూడో టెస్టు, జూలై 23-27 వరకు మాంచెస్టర్‌లో నాలుగో టెస్టు జరగనుంది. పురుషుల జట్టు చివరి మ్యాచ్ జూలై 31 నుండి జూలై 4, 2025 వరకు ది ఓవల్‌లో జరుగుతుంది. ఐదు మ్యాచ్‌ల టీ-20 సిరీస్‌తో మహిళల జట్టు పర్యటన ప్రారంభం కానుంది. ఆ తర్వాత మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. భారత మహిళల జట్టు తన మొదటి మ్యాచ్‌ని నాటింగ్‌హామ్‌లో 28 జూన్ 2025న ఆడనుంది. రెండో మ్యాచ్ జూలై 1న బ్రిస్టల్‌లో, మూడో మ్యాచ్ జూలై 4న ఓవల్‌లో, నాలుగో మ్యాచ్ జూలై 9న మాంచెస్టర్‌లో, ఐదవ మ్యాచ్ జూలై 12న ఎడ్జ్‌బాస్టన్‌లో జరుగుతాయి. ఆ తర్వాత మూడు వన్డేల సిరీస్ ప్రారంభం కానుంది. మొదటి మ్యాచ్ జూలై 16న సౌతాంప్టన్‌లో, రెండవది జూలై 19న లార్డ్స్‌లో, మూడో మ్యాచ్ జూలై 22న దర్హామ్‌లో జరుగుతుంది.

యూట్యూబ్‌లో రొనాల్డో తుఫాను

ఆధునిక ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డో ప్రముఖ సామాజిక మాధ్యమం యూట్యూబ్‌లో పెనుతుఫాను సృష్టిస్తున్నాడు. ఈ వేదికలోకి అరంగేట్రం చేసిన గంటల్లోపే రికార్డు స్థాయి 'సబ్‌స్క్రిప్షన్స్'తో యూట్యూబ్ మోత మోగిపోతోంది. బుధవారం యూట్యూబ్‌లోకి 'యువర్ క్రిస్టియానో' అనే పేరుతో చానెల్‌ను క్రియేట్ చేసిన రొనాల్డో.. కేవలం 90 నిమిషాల్లోనే 10 మిలియన్ సబ్‌స్క్రిప్షన్స్ (కోటి మంది)ను దాటాడు. యూట్యూబ్ చరిత్రలో ఇంత వేగంగా 10 మిలియన్ సబ్‌స్క్రైబర్స్‌ను దాటిన చానెల్ మరొకటి లేదు. దీంతో యూట్యూబ్ అతడికి 'గోల్డెన్ బటన్'ను అందించింది. ఇందుకు సంబంధించిన వీడియోనూ అతడు తన ట్రేడ్ మార్క్ సెలబ్రేషన్ 'సూ'ను పోలినట్టుగా 'థాంక్యూ సూ..బ్‌స్క్రైబర్స్' అని పోస్ట్ చేయగా అదీ రికార్డులు బద్దలు కొడుతోంది. ఇక తనకు కాబోయే భార్యను పరిచయం చేస్తూ చేసిన వీడియోతో యూట్యూబ్ అల్లకల్లోలమే అయింది. 12 గంటల్లోనే అతడి సబ్‌స్క్రైబర్స్ సంఖ్య ఏకంగా 10 మిలియన్స్ (పది కోట్లు) దాటేసింది. యూట్యూబ్‌లో పది కోట్ల సబ్‌స్క్రిప్షన్స్ ఉన్న చానెల్‌కు 'డైమండ్ బటన్'ను అందజేస్తారు. ఇదిలా ఉండగా రొనాల్డో అభిమానుల దెబ్బకు ప్రముఖ అమెరికన్ ఇన్‌ఫ్లూయెన్సర్, వ్యాపారవేత్త అయిన మిస్టర్ బీస్ట్ యూట్యూబ్‌లో నమోదు చేసిన రికార్డులన్నీ చెల్లాచెదురవుతున్నాయి. 10 మిలియన్స్ సబ్‌స్క్రిప్షన్స్ అయ్యేందుకు బీస్ట్‌కు 132 రోజులు అవసరమైతే రొనాల్డో దానిని కేవలం 12 గంటల్లోనే అందుకున్నాడు. ప్రస్తుతం బీస్ట్‌ను 311 మిలియన్స్ (31.1 కోట్లు) మంది అనుసరిస్తుండగా రొనాల్డో (ఇప్పటికే 22 మిలియన్స్ దాటింది) అభిమానులు ఇదే ఊపు కొనసాగిస్తే మరికొన్ని గంటల్లోనే అతడు ఆ రికార్డునూ ఊదిపారేసే అవకాశముంది.

24 ఏళ్లకే రిటైర్మెంట్..

భారత టీటీ (టేబుల్ టెన్నిస్) ప్లేయర్ అర్చన కామత్ 24 ఏళ్లకే రిటైర్మెంట్ ప్రకటించింది. పారిస్ ఒలింపిక్స్ 2024లో పోరాట ప్రదర్శన చేసిన కొద్ది రోజులకే ఆటకు వీడ్కోలు పలకడం అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది.కెరీర్‌లో ఎదిగే సమయంలో అర్చన ఈ నిర్ణయం తీసుకోవడానికి కారణం చదువు. ఆర్థికవేత్తగా స్థిరపడాలనే లక్ష్యంతో ఈ బెంగళూరు అమ్మాయి అమెరికా వెళ్లబోతోంది. మిచిగాన్ యూనివర్సిటీలో ఇప్పటికే అంతర్జాతీయ సంబంధాలు అంశంలో డిగ్రీ చేసిన అర్చన.. ఆర్థికశాస్త్రంలో మరో డిగ్రీ చేయడనికి సిద్దమైంది. 'చిన్నప్పటినుంచి టీటీ సహా చదువూ చాలా ఇష్టం. గతేడాదే ఆటకు వీడ్కోలు పలికి స్టడీస్ కోసం అమెరికా వెళ్లామనుకున్నా. అదే సమయంలో టీమ్ విభాగంలో భారత్ జట్టు పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. అందుకే నా నిర్ణయాన్ని వాయిదా వేశా. ఒలింపిక్స్ ముగిశాయి కాబట్టి ఆటకు వీడ్కోలు చెప్పా. నా నిర్ణయానికి ఆర్థిక అంశాలు అస్సలు కారణం కాదు. టీటీ క్రీడాకారిణిగా నాకు పూర్తి మద్దతు లభించింది. రెండేళ్ల తర్వాత భారత్‌కు వచ్చి మరో రూపమ్లో దేశానికి సేవలందిస్తా' అని అర్చన కామత్ తెలిపింది. 2023 జాతీయ సీనియర్ టేబుల్ టెన్నిస్ టోర్నీలో స్వర్ణం గెలిచిన అర్చన కామత్.. ఫామ్‌లో ఉన్న ఐహిక ముఖర్జీని వెనక్కి నెట్టి పారిస్ ఒలింపిక్స్‌కు వెళ్లే భారత జట్టులో చోటు దక్కించుకుంది. పారిస్‌లో ఆకుల శ్రీజ, మనిక బత్రా, అర్చన కామత్‌లతో కూడిన భారత మహిళల టీటీ జట్టు క్వార్టర్స్‌లో 1-3తో జర్మనీ చేతిలో ఓడిపోయింది. అర్చన మాత్రమే తన మ్యాచ్‌లో గెలిచింది. ఇక బెంగళూరుకు చెందిన 24 ఏళ్ల అర్చన పదో తరగతిలో 98.7 శాతం, ఇంటర్‌లో 97 శాతం మార్కులు సంపాదించింది. అర్చన తల్లిదండ్రులిద్దరూ వైద్యులు, సోదరుడు నాసాలో శాస్త్రవేత్త కావడం విశేషం.

టీమిండియాలోకి మళ్లీ వస్తా!

'ఉమ్రాన్ మాలిక్' గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు తరఫున ఆడుతూ ఫాస్టెస్ట్ బంతిని విసిరిన ఈ 'కశ్మీర్ ఎక్స్‌ప్రెస్' అందరి దృష్టిని ఆకర్షించాడు. 157 కిమీ వేగంతో ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత వేగవంతమైన బంతిని ఉమ్రాన్ సంధించాడు. ఐపీఎల్ ప్రదర్శనతో 2022లో భారత జట్టులోకి ఎంట్రీ ఇచ్చాడు. 10 వన్డేలు, 8 టీ20లు ఆడిన అతడు గాయాలతో జట్టుకు దూరమయ్యాడు. గాయాల నుంచి కోలుకొని మ్యాచ్‌లకు సిద్ధమయ్యాడు. ఈలోగా డెంగీ బారినపడ్డాడు. డెంగీ నుంచి కూడా కోలుకొని ప్రాక్టీస్ మొదలుపెట్టాడు. సెప్టెంబర్ 5 నుంచి దులీప్ ట్రోఫీ ప్రారంభం కానుంది. రుతురాజ్ గైక్వాడ్ నాయకత్వంలోని టీమ్ సీలో ఉమ్రాన్ మాలిక్ ఆడనున్నాడు. దులీప్ ట్రోఫీకి సిద్ధమవుతున్న ఉమ్రాన్ తాజాగా మాట్లాడుతూ.. 'నేను ఇప్పుడు బాగున్నాను. గాయాలు, డెంగీ నుంచి పూర్తిగా కోలుకున్నా. దులీప్ ట్రోఫీపై దృష్టిపెట్టా. బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో ప్రాక్టీస్ చేస్తున్నా. తప్పకుండా భారత జట్టులోకి మళ్లీ వస్తా. అందుకు ఈ సీజన్‌ను వినియోగించుకుంటా. దులీప్ ట్రోఫీ మా జట్టు విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించేందుకు సిద్ధమవుతున్నా' అని చెప్పాడు. ఉమ్రాన్ మాలిక్ ఐపీఎల్ 2022లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు తరఫున ఆడుతూ ప్రత్యర్థి బ్యాటర్లను ఇబ్బందిపెట్టాడు. లీగ్ దశలో సన్‌రైజర్స్ ఆడిన అన్ని మ్యాచ్‌ల్లోనూ ఉమ్రాన్ 'ఫాస్టెస్ట్ డెలివరీ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. 14 మ్యాచ్‌లలో 22 వికెట్లు పడగొట్టాడు. ఆ తర్వాత ఇబ్బందిపడిన ఉమ్రాన్.. ప్రధాన బౌలర్‌గా మాత్రం మారలేదు. పేస్ బాగున్నా భారీగా పరుగులు ఇస్తుండడం అతడికి ప్రతికూలంగా మారింది. 2024లో కేవలం ఒక్క మ్యాచ్‌లో మాత్రమే ఆడాడు.

సచిన్‌ను అధిగమించిన ఢిల్లీ వాసి!



క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌ను మాజీ జేఎన్‌యూ ఉద్యోగి, కంప్యూటర్ ట్రైనర్ వినోద్ కుమార్ చౌధరి (43) అధిగమించారు. గిన్నిస్ రికార్డుల సంఖ్యలో సచిన్‌ను వినోద్ చౌధరి వెనక్కి నెట్టారు. ఢిల్లీకి చెందిన వినోద్.. టైపింగ్‌లో ఏకంగా 20 గిన్నిస్ వరల్డ్ రికార్డులు సృష్టించారు. ఈ క్రమంలో 19 గిన్నిస్ రికార్డులను కలిగి ఉన్న సచిన్‌ను అతడు దాటేశారు. ఢిల్లీలోని కిరారి సులేమాన్ నగర్ గ్రామంలో వినోద్ కుమార్ చౌధరి నివాసం ఉంటున్నారు. కళ్లకు గంతలు కట్టుకుని అత్యంత వేగంగా టైపింగ్ చేయడం, నోటి పుల్ల (మౌత్ స్టిక్)తో టైపింగ్ చేయడం, ఆంగ్ల వర్ణమాలను ముక్కుతో వేగంగా టైప్ చేయడం వంటి వాటికి ప్రసిద్ధి చెందారు. ఇప్పటికే 19 గిన్నిస్ రికార్డులతో సచిన్‌ను సమం చేశారు. తాజాగా కళ్లకు గంతలు కట్టుకుని అంగ్ల అక్షరాలను కేవలం ఐదు సెకన్లలో జెడ్ నుంచి ఏ వరకూ (వెనక్కు) టైపింగ్ చేసి రికార్డు సృష్టించాడు. దాంతో క్రికెట్ దిగ్గజంను అధిగమించారు. సచిన్ టెండూల్కర్‌కు తాను పెద్ద అభిమానిని అని, క్రికెట్ దిగ్గజం చేతుల మీదుగా 20వ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికేట్‌ను అందుకోవాలనుకుంటున్నా అని వినోద్ కుమార్ చౌధరి తెలిపారు. 'నేను సచిన్ టెండూల్కర్‌ని చూస్తూ పెరిగాను. సచిన్ లాగా నా దేశం గర్వపడేలా చేయాలనుకుంటున్నా. ఓ భారతీయుడు తన రికార్డును అధిగమించినందుకు సచిన్ ఖచ్చితంగా గర్వపడతాడని నేను అనుకుంటున్నా' అని వినోద్ చెప్పుకొచ్చారు. వినోద్ కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్‌ను రన్ చేస్తున్నారు. పేద విద్యార్థులకు ఆయన శిక్షణ ఇస్తుంటారు.

కేఎల్ రాహుల్ రిటైర్మెంట్.. షాక్‌లో అభిమానులు?

టీమ్ ఇండియాలో స్టార్ ప్లేయర్గా కొనసాగుతూ ఉన్నాడు కేఎల్ రాహుల్. వికెట్ కీపర్ గా స్పెషలిస్ట్ బ్యాట్స్మెన్ గా సేవలు అందిస్తూ ఉన్నాడు అన్న విషయం తెలిసిందే. రిషబ్ పంత్ రోడ్డు ప్రమాదం బారిన పడి జట్టుకు దూరమైనప్పటినుంచి కూడా రాహుల్ ఇక వికెట్ కీపింగ్ బాధ్యతలు అందుకొని ఎంతో సమర్థవంతంగా ఇక ఆ బాధ్యతలను నిర్వర్తిస్తున్నాడు. అయితే గత కొంతకాలం నుంచి మాత్రం అతను ఫామ్ కోల్పోయి ఇబ్బంది పడటంతో.. ఇక అతని స్థానంలో మరొకరిని జట్టులోకి తీసుకోవడం చేస్తూ వస్తున్నారు సెలెక్టర్లు. అదే సమయంలో రోహిత్ శర్మ తర్వాత కేఎల్ రాహుల్ ఫ్యూచర్ కెప్టెన్ అవుతాడు అని అందరూ అనుకున్నప్పటికీ.. ఊహించని రీతిలో అతనికి చేదు అనుభవాలు ఎదురవుతూ వస్తున్నాయి. ఇక కెప్టెన్ అవడం కాదు కనీసం జట్టులో చోటు దక్కుతుందా లేదా అనే పరిస్థితులు ప్రస్తుతం కనిపిస్తూ ఉన్నాయి అని చెప్పాలి. అయితే సెలక్టర్లు అతనిపై నమ్మకం ఉంచి జట్టులో చోటు కల్పించినప్పటికీ.. అతను మాత్రం ఇక వరుసగా విఫలం అవుతూ చివరికి జట్టులో స్థానం కోల్పోతూనే ఉన్నాడు. ఇటీవల కేఎల్ రాహుల్ సోషల్ మీడియాలో పెట్టిన ఒక పోస్ట్ కాస్త అభిమానులను ఆందోళనకు గురిచేస్తుంది అని చెప్పాలి. ఏకంగా కేఎల్ రాహుల్ ఇంత తక్కువ వయస్సులోనే రిటైర్మెంట్కు సిద్ధమయ్యాడా అంటూ అందరూ చర్చించుకుంటున్నారు అని చెప్పాలి. కోహ్లీ, రోహిత్ తర్వాత ఆ లెవెల్ లో కి వెళ్లిన ఆటగాడిగా గుర్తింపును సంపాదించుకున్న కేఎల్ రాహుల్ మొన్నటికి మొన్న జరిగిన శ్రీలంకతో వన్డే సిరీస్ లో కూడా విఫలమయ్యాడు. దీంతో త్వరలో బంగ్లాదేశ్ లో జరగబోయే సిరీస్ లో అతను ఆడతాడా లేదా అనే విషయంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయ్. ఇలాంటి సమయంలో ఇక కేఎల్ రాహుల్ ఇన్స్టాగ్రామ్ లో పెట్టిన ఒక పోస్ట్ అందరిని ఆలోచింపచేస్తుంది. నిరాశతో కేఎల్ రాహుల్ రిటైర్మెంట్ ఆలోచన ఏమైనా చేశాడా ఏంటి అని అభిమానులు ఆందోళన చెందుతూ ఉన్నారు. ఏం జరగబోతుందో చూడాలి..

లౌసాన్ డైమండ్ లీగ్..

రెండో స్థానంలో నిలిచిన నీరజ్ చోప్రా..!

పారిస్ ఒలింపిక్స్ 2024లో భారత్‌కు రజత పతకాన్ని అందించిన స్టార్ అథ్లెట్ నీరజ్ చోప్రా ఇప్పుడు కొత్త స్టైల్‌లో కనిపిస్తున్నాడు. నీరజ్ లౌసాన్ డైమండ్ లీగ్-2024లో అద్భుత ప్రదర్శన చేసి ఫైనల్స్‌లోకి ప్రవేశించాడు. ఈ టోర్నీలో నీరజ్ చోప్రా పారిస్ ఒలింపిక్స్ 2024లో తన రికార్డును బద్దలు కొట్టాడు. పారిస్ ఒలింపిక్స్‌లో జావెలిన్‌ని 89.45 మీటర్లు విసిరి రజత పతకం సాధించగా.. లౌసాన్ డైమండ్ లీగ్‌లో మాత్రం 89.49 మీటర్లు విసిరి అద్భుతంగా త్రో చేసి రెండో స్థానంలో నిలిచాడు. పారిస్ ఒలింపిక్స్ 2024లో నీరజ్ చోప్రా ఈ సీజన్‌లో తన దూరమైన త్రోను చేశాడు. ఈ ఒలింపిక్స్‌లో అతను 89.45 మీటర్లు విసిరాడు. లౌసాన్ డైమండ్ లీగ్‌లో అతను ఈ రికార్డును బద్దలు కొట్టాడు. ఈ సీజన్‌లో తన అత్యుత్తమ త్రో 89.49 మీటర్లు చేశాడు. ఏది ఏమైనప్పటికీ నీరజ్ చోప్రా కెరీర్‌లో అత్యుత్తమ త్రో 89.94. నీరజ్ చోప్రా ప్రస్తుతం గాయంతో బాధపడుతున్నాడు. అతను శస్త్రచికిత్స చేయించుకోవలసి ఉంది. అయితే ఇది ఉన్నప్పటికీ అతను ఈ లీగ్‌లో పాల్గొనాలని నిర్ణయించుకున్నాడు. గాయం ప్రభావం అతనిపై కూడా కనిపించింది. నీరజ్ చోప్రా క్వాలిఫైయింగ్ రౌండ్‌లో 4 ప్రయత్నాల్లో నాలుగో స్థానంలో నిలిచాడు. 5వ త్రోలో మూడో స్థానంలో నిలవగా.. చివరి త్రోలో రెండో స్థానంలో నిలిచాడు. నీరజ్ చివరి త్రోను 89.49 మీటర్లు విసిరాడు. పారిస్ ఒలింపిక్స్ 2024లో కాంస్య పతకం సాధించిన గ్రెనడా ఆటగాడు అండర్సన్ పీటర్స్ ఈ రౌండ్‌లో అత్యుత్తమ ప్రదర్శన చేశాడు. అండర్సన్ పీటర్స్ కూడా చివరి ప్రయత్నంలో 90.61 మీటర్లు విసిరి మొదటి స్థానంలో నిలిచి ఫైనల్‌కు టికెట్ దక్కించుకున్నాడు. పారిస్ ఒలింపిక్స్‌లో అండర్సన్ పీటర్స్ 88.54 మీటర్లు విసిరాడు. నీరజ్ చోప్రా 89.49 మీటర్లు విసిరి రెండో స్థానంలో జర్మనీకి చెందిన జూలియన్ వెబర్ 87.08 మీటర్లు విసిరి మూడో స్థానంలో నిలిచారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

అన్నీ సమపాళ్లలో ఉంటేనే..!

'విజయవంతమైన సినిమాల్లో భాగమవ్వాలంటే కొన్ని త్యాగాలు తప్పని సరి" అంటోంది నటి శ్రుతిహాసన్. కొన్ని కథలు వింటున్నప్పుడే సూపర్ హిట్ అని నమ్మకం కలిగినప్పుడు పాత్ర నిడివిని దృష్టిలో పెట్టుకుని ఎందుకు వదులుకోవాలని ప్రశ్నిస్తోంది. ఒకప్పటికీ ఇప్పటికీ కథల ఎంపికలో తన ఆలోచనా ధోరణి పూర్తిగా మారిందని చెబుతోంది. "నేను ఓ కథకు ఓకే చెప్పే క్రమంలో చాలా అంశాల్ని లెక్కలోకి తీసుకుంటాను. ముఖ్యంగా పాత్ర నిడివి కంటే సినిమాలో కమర్షియాలిటీ ఉందా? లేదా? అన్నది గమనిస్తా. పాత్ర నిడివిని బట్టీ జయాపజయాలు ఆధారపడి ఉంటాయని నేను అనుకోను. నేను కొన్ని సినిమాల్లో పూర్తి నిడివి ఉన్న పాత్రలు చేశా. వాటిలో ఫ్లాఫ్ అయినవి ఉన్నాయి. అలాగే చిన్న పాత్రల్లో కనిపించినప్పటికీ పెద్ద హిట్టయినవీ ఉన్నాయి. ఆ మధ్య 'సలార్' విషయంలో నా పాత్ర విషయమై ఇలాంటి ప్రశ్నలు తలెత్తాయి. నిజానికి ఆ పాత్ర విషయంలో నాకెలాంటి ఫిర్యాదులు లేవు. ఎందుకంటే ఓ మంచి వంటకం తయారవ్వాలంటే అందులో అన్నీ సమపాళ్లలో ఉండాల్సిందే. ముఖ్యంగా పెద్ద చిత్రాల విషయంలో ఏవి ఎక్కువుండాలి, ఏవి తక్కువుండాలనేది దర్శకుడు నిర్ణయం తీసుకుంటాడు. పైగా చేసేది హిట్టు చిత్రమని తెలిసినప్పుడు అలాంటి వాటిని ఎందుకొదులుకోవాలి" అని చెప్పుకొచ్చింది శ్రుతి. ప్రస్తుతం ఆమె తెలుగులో 'డెకాయిట్', తమిళంలో 'కూలీ' తదితర చిత్రాల్లో నటిస్తోంది.

పెళ్ళి పీటలు ఎక్కబోతున్న మరో హీరోయిన్

మరికొద్ది రోజుల్లో శ్రావణ మాసం ముగుస్తోంది. ఈ నేపథ్యంలో ఎటు చూసిన పెళ్ళిళ్ళు, నిశ్చితార్ధాల ఒకటే హడావిడి. ఈ పెళ్లిళ్ల హడావిడి టాలీవుడ్ లో కనిపిస్తోంది. ఇటీవల అక్కినేని వారసుడు నాగ చైతన్య, శోబితా దూళిపాళ్లల నిశ్చితార్థం గ్రాండ్ గా జరిగింది. త్వరలో మూడు ముళ్ల బంధంతో వైవాహిక జీవితంలోకి అడుగుపెట్ట బోతున్నారు ఈ జంట. ఇక మరో యంగ్ జోడి కిరణ్ అబ్బవరం, రహస్య గోరఖ్ ఒక్కటయ్యారు. తాజగా ఓ యంగ్ హీరోయిన్ కూడా పెళ్లి పీటలు ఎక్కబోతుంది. ఆ భామ మరెవరో కాదు మెగా ఆకాష్. నితిన్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో వచ్చిన 'లై' సినిమాతో టాలీవుడ్ లు పరిచయమయింది మెగా ఆకాష్. ఆ సినిమా అంతగా ఆకట్టు కోలేదు. రెండవ సినిమాగా వచ్చిన చల్ మోహన్ రంగా కూడా ఫ్లాప్ గా మిగిలింది. దీంతో టాలీవుడ్ లో అవకాశాలు తగ్గాయి. దాదాపు అరడజను సినిమాల్లో నటిస్తే రాజా రాజా చోర ఒక్కటే హిట్. అటు కోలీవుడ్ లోను ఒకటి అరా హిట్స్ తో సాగుతుంది అమ్ముడు కెరీర్. కాగా మెగా ఆకాష్ తన ప్రియుడుతో వైవాహిక జీవితంలో అడుగుపెట్టేందుకు నిశ్చయించుకుంది. ఆరేళ్లుగా ప్రేమలో ఉన్న మెగా ఆకాష్ ఈ గురువారం అనగా ఆగస్టు 22న ప్రియుడు సాయి విష్ణుతో నిశ్చితార్థం చేసుకుంది. ఈ మేరకు సోషల్ మీడియాలో 'నా కల నిజమైంది.

రామ్ చరణ్‌కు ఇష్టమైన సినిమా

'మెగా పవర్ స్టార్' రామ్ చరణ్ ఇటీవల ఓ జాతీయ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ ఇంటర్వ్యూలోని ర్యాపిడ్ ఫైర్‌లో పలు ప్రశ్నలు అడగ్గా.. చరణ్ సమాధానాలు ఇచ్చారు. ఈ క్రమంలో తనకు ఇష్టమైన సినిమా మగధీర అని చెప్పారు. 'ఆరెంజ్, రంగస్థలం చిత్రాలంటే నాకు ఇష్టం. మగధీర నా ల్యాండ్‌మార్క్ మూవీ. చాలామంది అభిమానులకు ఈ సినిమా అంటేనే చాలా ఇష్టం. అందుకే నేను కూడా మగధీర పేరే చెబుతా' అని అన్నారు. మీకు ఇష్టమైన హీరోయిన్ ఎవరనే ప్రశ్నకు.. ఒకరి పేరు ఎలా చెప్పగలను అని రామ్ చరణ్ పేర్కొన్నారు. ఈతరం హీరోయిన్స్‌లో మాత్రం సమంత అంటే ఇష్టం అని చెప్పారు. ఇష్టమైన హీరో పేరు అడగ్గా.. కోలీవుడ్ స్టార్ సూర్య పేరు చెప్పుకొచ్చారు. తనకు రొమాంటిక్ కంటే యాక్షన్ సినిమాలు అంటేనే ఎక్కువగా ఇష్టం అని చరణ్ తెలిపారు. తాను కామెడీ ఎప్పుడూ చేయలేదని, బుచ్చిబాబుతో చేస్తోన్న సినిమా ఈ జానర్‌లోనే ఉంటుందన్నారు. ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబుతో రామ్ చరణ్ 'ఆర్‌సీ 16' చేస్తున విషయం తెలిసిందే. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో రానున్న ఈ చిత్రంను మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో తెరకెక్కుతోంది. ఇందులో చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కనిపించనున్నారు. మరోవైపు 'గేమ్ ఛేంజర్'తో చరణ్ బిజీగా ఉన్నారు. ఎస్ శంకర్ దర్శకత్వంలో పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ సినిమా రూపొందుతోంది.

ఆ సీన్స్ పాయెటిక్‌గా ఉంటాయి

తొలినాళ్లలో విడుదలైన సవ్యసాచి, మిస్టర్ మజ్ను చిత్రాలు పెద్దగా ఆడకపోయినా.. 'ఇస్మార్ట్‌శంకర్'తో బ్లాక్‌బాస్టర్ హిట్ కొట్టేసింది నిధి అగర్వాల్.కౌంట్ కంటే కంటెంట్‌కే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ జాగ్రత్తగా సినిమాలు చేస్తున్నది ఈ అందాలనిధి. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ చేతిలో ఉన్న సినిమాలు సామాన్యమైనవి కావు. వాటిలో ఒకటి పవన్‌కల్యాణ్ 'హరిహరవీరమల్లు' కాగా, రెండోది ప్రభాస్ 'రాజా సాబ్'. ఇద్దరు సూపర్‌స్టార్లతో ఒకేటైమ్‌లో జతకట్టి అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నది నిధి అగర్వాల్. ఇటీవల ముంబయ్‌లో జరిగిన ఓ ప్రైవేటు కార్యక్రమంలో తన సినిమాల గురించి మాట్లాడింది నిధి. ' పవన్ సార్ 'హరిహరవీరమల్లు'లో రాజుల కాలంనాటి పాత్ర చేస్తున్నా. ఇందులో నా పాత్ర గమ్మత్తుగా, రొమాంటిక్‌గా ఉంటుంది. వపన్‌సార్, నేనూ కలిసి నటించిన సన్నివేశాలు పాయెటిక్‌గా ఉంటాయి. ఓల్డ్ క్లాసిక్స్ చూసిన ఫీల్ కలుగుతుంది. అలాగే.. ప్రభాస్ 'రాజా సాబ్'లో కూడా భిన్నమైన పాత్ర చేస్తున్నాను. ఈ తరహా సినిమా చేయడం ప్రభాస్‌తో పాటు నాకూ కొత్తే. ఏదేమైనా ఇద్దరు సూపర్‌స్టార్లతో కలిసి నటిస్తుండటం చాలా ఆనందంగా ఉంది' అంటూ చెప్పుకొచ్చింది నిధి అగర్వాల్.

స్టార్ హీరోయిన్‌పై బ్యాన్..

ఒక స్టార్ హీరోయిన్‌పై తెలుగు, తమిళమూవీ ఇండస్ట్రీలు బ్యాన్ విధించాయనే విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. ఆ ముద్దుగుమ్మ మరెవరో కాదు ఇలియానా. ఈ పేరు వినగానే మనకు నాజుకైన నడుము, ఇన్నోసెన్సే గుర్తుకు వస్తాయి. పర్సనల్ లైఫ్ తనకు నచ్చినట్లు లీడ్ చేస్తుందేమో కానీ కాంట్రవర్సీల జోలికి వెళ్లదు. ఇలాంటి తారపై ఎందుకు బ్యాన్ విధించారు? అనేది తెలుసుకుందాం. ఇలియానా దేవదాసు సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. పోకిరిసినిమా తర్వాత స్టార్ హీరోయిన్ అయిపోయింది. ఆమెకు లెక్కలేనని అవకాశాలు యూ కట్టాయి తమిళం హిందీలో కూడా ఎన్నో ఆఫర్లు ఆమెను వరించాయి. పోకిరిసినిమా తర్వాత దాదాపు 5-6 ఏళ్ల దాకా ఆమె కెరీర్‌లో వెనుతిరిగి చూసుకోలేదు. మహేష్, బన్నీ, తారక్, రవితేజ వంటి స్టార్ హీరోయిన్లతో నటించి సూపర్ హిట్స్ అందుకుంది. అయితే ఆమె సౌత్ ఇండియాలో దూసుకుపోతున్న ఇంట్లోనే హఠాత్తుగా తమిళ తెలుగు ఇండస్ట్రీలకు దూరమైంది. బాలీవుడ్ పై మోజుతో అటు వెళ్లిపోయింది అని అనుకున్నారు. కానీ అది నిజం కాదు. కోలీవుడ్, టాలీవుడ్ ఇండస్ట్రీలు ఆమెను బ్యాన్ చేశాయని తాజాగా ఒక నిర్మాత షాకింగ్ విషయం బయట పెట్టాడు. రీసెంట్ ఇంటర్వ్యూలో ఆ నిర్మాత మాట్లాడుతూ.. " ఒకానొక సమయంలో హీరోయిన్ఇలియానాతమిళమూవీనిర్మాత నుంచి రూ.40 లక్షలు అడ్వాన్స్ తీసుకుంది. కానీ ఆ ప్రొడ్యూసర్ కు డేట్స్ ఇవ్వలేదు. డేట్స్ కేటాయించ లేనప్పుడు డబ్బులు అయినా తిరిగి ఇవ్వాలి.

idlebrain.com
exclusive

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com